**మనసులో పెట్టుకోను..**

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెపుతాం) నందమూరి వారసులు బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్-కల్యాణ్ రామ్ మధ్య విభేదాలున్నాయంటూ కొంతకాలం నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విభేదాలకు స్వస్తి పలికేలా చేసేందుకు ఎంతోమంది పెద్దలు ప్రయత్నించారుకానీ కుదర్లేదు. సీనియర్ ఎన్టీఆర్ వర్ధంతి సమయంలో ఎన్టీఆర్ ఘాట్ కు వెళ్లి తారక్, కల్యాణ్ రామ్ తాత తారకరాముడికి నివాళులర్పించారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం**

తమిళనాడు,అక్టోబర్17,(నిజం చెపుతాం) దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో జరిగిన రైలు ప్రమాద ఘటన మరువకముందే.. తాజాగా గురువారం అస్సాంలో మరో రైలు ప్రమాద ఘటన చోటు చేసుకుంది.అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం జరిగింది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది.


సూర్యాపేట | శుక్రవారం | 18-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 257 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ప్రధాని మోదీ అధ్యక్షతన
# ఎన్డీయే సమావేశం...

- ఛండీగఢ్ లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ
- చంద్రబాబు, పవన్ లో ఉల్లాసంగా మాట్లాడిన మోదీ




న్యూఢిల్లీ,అక్టోబర్17,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఛండీగఢ్ లో నేడు ఎన్డీయే భాగస్వామ్య పక్షాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే తదితరులు హాజరైన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. త్వరలో జరగనున్న మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికల అంశం కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ సమావేశం సందర్భంగా చంద్రబాబు, పవన్ లతో ప్రధాని మోదీ ఎంతో ఉల్లాసంగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి.





## ఈ నెల 23న సాయంత్రం
## తెలంగాణ కేబినెట్ సమావేశం

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెపుతాం) ఈ నెల 23వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. కేబినెట్ భేటీకి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు.ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసాపై చర్చించే అవకాశముంది. అన్ని వివరాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి. అటు, ఈ నెలాఖరున అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.



## పరువు నష్టం కేసులో...
## స్టేట్‌మెంట్ ఇవ్వనున్న కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు ఉదయం నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరు కానున్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో ఆయన కోర్టుకు హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ కూడా వాంగ్మూలం ఇవ్వనున్నారు. ఉదయం 11.30 గంటలకు కేటీఆర్ నాంపల్లి కోర్టుకు హాజరు కానున్నారు.కొండా సురేఖ తనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పరువుకు నష్టం కలిగించారంటూ కేటీఆర్ ఈ నెల 3న నాంపల్లి క్రిమినల్ కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరిపిన న్యాయస్థానం విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. కేటీఆర్ సహా సాక్షుల వాంగ్మూలాలను శుక్రవారం నాడు నమోదు చేస్తామని కోర్టు తెలిపింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు రేపు కోర్టుకు హాజరు కానున్నారు. కాగా, కోర్టులో 23 రకాల ఆధారాలను కేటీఆర్ తరపు న్యాయవాది సమర్పించారు.



## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు
## ఈటల రాజేందర్ కౌంటర్

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెపుతాం) మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు విసిరిన సవాల్‌పై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ... మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్నారు. అయితే మూసీని సంరక్షించుకోవాలంటే మొదట కెమికల్ నీళ్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటిగా మార్చాలన్నారు.అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలని నిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు.



## పోడు భూముల విషయంలో ...
## అత్యుత్సాహం ప్రదర్శించవద్దు
## అటవీ అధికారులకు మంత్రి సీతక్క

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెపుతాం) పోడు భూముల విషయంలో అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ... ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు. ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు. గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్‌కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కులగణన జరుగుతోందని... అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు.

## విశాఖలో బెట్టింగ్ యాప్ ముఠా గుట్టు రట్టు

విశాఖ,అక్టోబర్17,(నిజం చెపుతాం) విశాఖ పోలీసులు ఓ బెట్టింగ్ యాప్ దందాను బట్టబయలు చేశారు. ఈ ముఠా విశాఖ కేంద్రంగా బెట్టింగ్ యాప్ సాయంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వందల సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు చెక్ బుక్ లను, 10 ల్యాప్ టాప్ లు, 8 డెస్క్ టాప్ లు, ఓ కారు, బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై విశాఖ పోలీస్ కమిషనర్ వివరాలు తెలిపారు. అహ్మదాబాద్ నుంచి వచ్చిన సమాచారంతో విచారణ జరిపామని వెల్లడించారు. సైబర్ నేరస్తులకు చైనాతో సంబంధాలున్నాయని, రకరకాల పేర్లతో బెట్టింగ్ యాప్ లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆర్బీఐ అనుమతి లేకుండానే బెట్టింగ్ యాప్ నిర్వహిస్తున్నారని, బెట్టింగ్ యాప్ సొమ్మును చైనా, తైవాన్ దేశాలకు పంపిస్తున్నారని సీపీ వివరించారు. దాదాపు 800 ఖాతాలతో వీరు లావాదేవీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## ఈ నెల 21 నుంచి దక్షిణ కొరియా పర్యటనకు
## తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు

- మూసీ పునరుజ్జీవంపై అధ్యయనానికి సియోల్ పర్యటన
- ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు పర్యటన
- సియోల్ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని పరిశీలించనున్న బృందం



హైదరాబాద,అక్టోబర్17,(నిజం చెపుతాం) మూసీ పునరుజ్జీవంపై అధ్యయనానికి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు త్వరలో దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు వారు సియోల్‌లో పర్యటిస్తారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా పర్యటించనున్నారు. సియోల్‌లో రివర్ ఫ్రంట్ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.ఈ పర్యటనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, 12 మంది ఎమ్మెల్యేలు, మూసీ రివర్ ఫ్రంట్ ఎండీ దానకిశోర్‌తో పాటు మరో ఆరుగురు అధికారులు కూడా వెళ్లనున్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించిన సంఘం అధ్యక్షులు బోయిని విద్యాకర్



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్17, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం అధ్యక్షులు బోయిని విద్యాకర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు మహబూబ్నగర్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని సభలో హామీ ఇచ్చారు.ఇప్పటివరకు ఎలాంటి ప్రయత్నాలు జరగలేదని అన్నారు.కర్ణాటక రాష్ట్రంలో బోయలను ఎస్టీలుగా పరిగణిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్లోని కొన్ని చోట్ల కూడా పరిగణిస్తున్నారు. తెలంగాణలోనూ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సంఘం అధ్యక్షులు బోయిని విద్యాకర్,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భూపని గణేష్ ,గుజ్జుల మునయ్య,మాజీ ఉపాధ్యక్షులు మండల సత్తయ్య,కిష్టం బాలయ్య,బోయిని వెంకటేశం,బోయిని సుధాకర్,కిష్టం దుర్గయ్య,భూపని గోపాల్,భూపాల్ శంకరయ్య,తదితరులు,పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలు బంద్ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 17(నిజం చెపుతాం)

ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల నిరవధిక బంద్ నేటికీ నాలుగు రోజులు పూర్తి చేసుకున్నది అని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనల్ సెక్రటరీ ఈ సందర్భంగా మాట్లాడుతూ...భువనగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఈ క్రింది విధంగా వినతి పత్రం అందజేసినారు. గౌరవనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వ్రాయునది ఏమనగా మేము యాదాద్రి భువనగిరి చెందిన ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం మీతో బాధ్యతగా విన్నవించు కొంటున్నాము అని ప్రార్థన అని వేడుకున్నారు.గత మూడు సంవత్సరములుగా కళాశాలకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనములు ప్రభుత్వం నుండి పొందలేదు దీని కారణంగా కళాశాల నిర్వహణ కష్టతరంగా మరియు అధ్యాపకులు వేతనాలు కూడా చెల్లించుకోలేక అప్పుల బాధలను భరిస్తూ కళాశాల మూసివేత దిశగా మా యొక్క పరిస్థితి కల్పించ సాగాయి దీనితో మేము కళాశాల నిరవధిక బంద్ కు దిగవలసిన అవసరం ఏర్పడింది ఇకనైనా ప్రభుత్వం దీని యందు పరిశీలించి తగిన న్యాయం చేయాలని మీ ద్వారా కోరుకుంటున్నాము. అంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విన్నవించుకున్నారు. శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్,ప్రిన్సిపల్ యాకూబ్,జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి శ్రీ నవ భారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్,స్టాన్ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రతినిధులు ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

సింగన బోయిన మల్లేశం, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ మధిర మల్లేశం, టైమ్స్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సోను ప్రిన్సిపల్ వెంకన్న, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్,వైస్ ప్రిన్సిపల్ మహేందర్, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ రామోజు రమేష్, వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చింతల శివ, భువనగిరి పట్టణ అధ్యక్షులు రాహుల్, ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి




రాజాపేట, అక్టోబర్ 17(నిజంచెపుతాం)

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో నాగవేణి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.సూపరిండెంట్ఇన్నారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో పీడీఎస్ రైస్ దందా గుట్టు రట్టు - ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో అరెస్టులు



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

పీడీఎస్ రైస్ దందా గుట్టు రట్టు చేస్తూ నల్గొండ పోలీసులు మరోసారి తమ తక్షణ చర్యతో ఆకట్టుకున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కి తరలించే ముఠా పోలీసుల కంట పడింది. మిర్యాలగూడ రూరల్ మరియు వాడపల్లి పోలీసుల ప్రత్యేక డ్రైవ్లో ఈ అక్రమాన్ని అడ్డుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్న అక్రమార్కులు ఈ దందాను జరుపుతున్నారు. పోలీసులు వారి అక్రమ కార్యకలాపాలపై ముడి వేసి, రెండు లారీల్లో రూ. 18 లక్షల విలువైన పీడీఎస్ రైస్ను స్వాధీనం చేసుకున్నారు.ఈ ప్రత్యేక ఆపరేషన్ను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు, అయితే మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు. పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకోవడానికి పోలీసులు మరింత సమాచారం సేకరిస్తున్నారు.పోలీసుల సత్వరచర్యపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు, రేషన్ దందా ఏరివేయడానికి పోలీసులు అనుసరిస్తున్న కఠిన చర్యలు పేదలలో నమ్మకం కలిగించాయి.

# కీడు వచ్చిందని ఊరు ఖాళీ

### ప్రజలలో భయం, మూఢనమ్మకాలపై చైతన్యం అవసరం"



వేములపల్లి అక్టోబర్ 17 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెంలో ఇటీవల వరుసగా మరణాలు సంభవించడం స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అనారోగ్య కారణాలతో కొందరు, రోడ్డు ప్రమాదాల్లో మరికొందరు, వృద్ధులు సహా మరణాలు జరగడంతో గ్రామంలో "కీడు" దాపరించిందని భావించారు. ఈ పరిణామాలతో భయంతో ఉన్న గ్రామస్థులు, కీడు పోవాలంటే సంప్రదాయాలను అనుసరించాలనే నమ్మకంతో ఊరంతా ఖాళీ చేయాలని నిర్ణయించారు. సూర్యోదయానికి ముందే పిల్లలతో సహా పెద్దలు ఊరిని ఖాళీ చేసి సాయంత్రం సూర్యాస్తమయం వరకు బయటే ఉండాలనే సంప్రదాయం పాటించారు.ఈ ఘటన స్థానికంగా ఆందోళన రేకెత్తించింది. కీడు ముప్పు తొలగించడానికి గ్రామస్తులు ఏకంగా ఊరంతా ఖాళీ చేయడం, ఇలాంటి మూఢనమ్మకాలకు లోనవుతుండటం ఆవేదన కలిగించే విషయం. ఈ రకమైన ఆచారాలు సమాజంలో ఇంకా ప్రబలంగా ఉన్నాయని స్పష్టమవుతోంది.

**మూఢనమ్మకాల పట్ల ప్రజలకు చైతన్యం అవసరం:**

మూఢనమ్మకాలు మన సమాజంలో ఇంకా బలంగా ఉంటున్నాయి. అవి మన జీవితాలను ప్రభావితం చేసి, కొన్ని సందర్భాల్లో అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తాయి. ఈ విషయంలో ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలి. వైద్యపరమైన సమస్యలు, ప్రమాదాలు సహజసిద్ధంగా జరుగవచ్చు, కానీ వాటికి మూఢనమ్మకాలను జోడించడం అత్యంత ప్రమాదకరం. ప్రజలందరూ విద్య, విజ్ఞానం ద్వారా చైతన్యవంతులై, ఇలాంటి ఆచారాలను నమ్మకుండా సమాజానికి భవిష్యత్తు కోసం కృషి చేయాలి.ఈ ఘటనలో, గ్రామస్థుల కీడు పోవాలనే ప్రయత్నం వాస్తవానికి ప్రజలకు మరింత మానసిక ఒత్తిడికి గురిచేసే అవకాశం ఉంది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మరియు స్థానిక నేతలు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ప్రజలలో వివేకాన్ని పెంపొందించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి......లింగంగౌడ్ జాజుల



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. వాల్మీకి జయంతి ఉత్సవాల సందర్భంగా రవీంద్ర భారతిలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జజుల మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని, పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుందని, ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు

## మిర్యాలగూడ యాదగార్ పల్లి లో ధరల పెరుగుదల పై ప్రజల నిరసన



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం యాదగార్ పల్లి గ్రామంలో నిత్యావసర వస్తువుల, కూరగాయల ధరల పెరుగుదల పేద మరియు మధ్యతరగతి ప్రజల జీవనశైలిని విపరీతంగా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది. ప్రజలు నిత్యం వినియోగించే వస్తువుల ధరలు రెట్టింపు వేగంతో పెరుగుతూ సామాన్యుల కడుపు భారం పెంచుతున్నాయి. ఆహార పదార్థాలు, కూరగాయలు వంటి ప్రాథమిక అవసరాలు కూడా సాధారణ ప్రజలకు అందని ద్రవ్యంగా మారుతున్నాయి.ఈ రోజున యాదగార్ పల్లి గ్రామంలో ఈ పరిస్థితులపై ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా వ్యతిరేకించారు. నిరసనకారులు మాట్లాడుతూ, "నిత్యావసర వస్తువులు మరియు కూరగాయల ధరల పెరుగుదల పేద ప్రజల జీవనశైలిని మరింత కష్టాల్లోకి నెడుతోంది. రవాణా ధరలు, నిత్యావసర సరుకులు పెరిగిపోవడంతో మనం నిత్యం తీసుకునే ఆహారంలో కూడా కోతలు వేయాల్సిన పరిస్థితి వచ్చింది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

**విపరీతమైన ధరల పెరుగుదలపై వాగ్ధాటిగా విమర్శలు**

ధరల పెరుగుదలతో కేవలం పేద ప్రజలే కాకుండా మధ్యతరగతి కుటుంబాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. నిరసనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ, "ఇప్పటికే మా కుటుంబాలు రోజువారి ఖర్చులను నిర్వర్తించడంలో కష్టపడుతుండగా, ఈ ధరల పెరుగుదల మనలను మరింత దిగజార్చుతోంది," అని తమ బాధను తెలియజేశారు. రైతులు కూడా ఇదే అంశంపై తమ ఆవేదనను వెల్లడిస్తూ, "కూరగాయల ధరలు నాసిరకమైన విధంగా పెరుగుతుంటే మాకు అతి తక్కువ ధరలు రావడం, వ్యాపార మోసాలు పెరగడం పట్ల ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి," అని అన్నారు.

**సమస్యల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం**

ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వాల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సహాయం చేయాల్సిన సమయంలో ప్రభుత్వం స్పందించడం లేదని, తక్షణమే ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ధనమ్మ దశ దినకర్మలో మాజీ ఎంపిటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న సహాయం



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

చందుపట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఐటిపాముల ధనమ్మ దశ దినకర్మలో గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న తన వంతు సహాయంగా ఒక క్వింట బియ్యాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం నాయకులు సిల్వేర్ ప్రభాకర్, గోనె నరసింహారావు, బిజెపి నాయకులు యానాల శ్రీనివాసరెడ్డి, మాచర్ల సుదర్శన్, పోలగోని వెంకన్న, చింతామల్ల శీను, ఆలకుంట్ల యాదగిరి, నిమ్మల నవీన, గోనే కాంతారావు, మందుల యాదగిరి, కొల్లు రాములు, పాపులు, జిల్లా అశోక్, గుండగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి: సమాజ సేవలో గొప్పనామం



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, ఎం సి పి ఐ(యు) అగ్రనాయకులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16 వ వర్ధంతి సందర్భంగా, ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, విన్ రెడ్డి, హంస రెడ్డి వారు పూలదండ వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య గారు మాట్లాడుతూ, "కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారు తెలంగాణ ఉద్యమంలో చేసిన గొప్ప కృషి, సామాజిక సేవకు దోహదం అందించారు. వారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు జరుగడం ద్వారా సమాజం అభివృద్ధి చెందింది" అని పేర్కొన్నారు.

అనేక మంది ప్రజల హక్కుల కోసం పోరాడి, మద్దికాయల ఓంకార్ గారు వారి సేవలను మరింత గర్వంగా చెప్పుకునేలా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు కూడా వారి గొప్పతనాన్ని స్మరించారు, ఆయన దారిలోనే ప్రజల సేవకు తనను తాను అంకితం చేసేందుకు ప్రేరణ పొందుతున్నారని తెలిపారు.ఈ విధంగా, మద్దికాయల ఓంకార్ గారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను, చరిత్రను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను పునరావృతం చేశారు.

## ప్రభుత్వం వెంటనే సంచార జాతుల జనాభా లెక్కలు తీయ్యాలి



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 17(నిజం చెపుతాం)

సంచార జాతుల జనాభా లెక్కలు తీయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ...యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోజు నిర్వహించిన సంచార జాతుల జిల్లా సంఘం సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పడికి 78 సంవత్సరాలైనా సంచార జాతులకు జనాభా లెక్కలు తీయలేదని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక అధికారి నియమించి ప్రతి గ్రామంలో మండలంలో నియోజకవర్గంలో జిల్లా స్థాయిలో సంచారజాతుల జనాభా లెక్కలు తీయాలన్నారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సంచారజాతులను ప్రత్యేక కులాల కేటగిరిగా పరిగణలోకి తీసుకొని ఎంబీసీ కమిషన్ వేసి నాలుగు శాతం రిజర్వేషన్ ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి ఉద్యోగం, విద్యారంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సంచార జాతులకు నేటికీ దేశ సంచారం చేస్తూ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంచార జాతకులకు వేయి కోట్లతో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అలాగే ఆ యొక్క నిధులను కేవలం సంచార జాతులు వినియోగించుకునే విధంగా ప్రభుత్వ చట్టం చేయాలన్నారు, ప్రభుత్వం వారికి సామాజికంగా, హార్దికంగా,భౌతికంగా, రాజకీయంగా పెద్దపీట వేయాలన్నారు. ప్రభుత్వం సంచార జాతకులకు గ్రామ పంచాయతీలో జడ్పిటిసి స్థానిక సంస్థల్లో సహకార ఎన్నికల్లో ఎటువంటి రుసుము లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలన్నారు, అలాగే సంచార జాతకులకు 2 లక్షల రూపాయల వరకు పూర్తి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు, వెనుకబడిన తరగతులను ప్రాధాన్యత ఇచ్చినప్పుడే దేశం సమతుల్యతతో సమగ్రతతో ముందుకు పోతుంది అని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యాలు, జోకయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మునుగోడు అక్టోబర్ 17 (నిజం న్యూస్):**

మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో సభ్యత్వం నమోదు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య,జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్, మండల ఉపాధ్యక్షులు చోలేటి బ్రహ్మచారి, ఏర్పుల క్రాంతి,మండల కోశాధికారి బొమ్మకంటి నర్సింహా, యువమోర్చ మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు నందిపాటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# మైనర్ విద్యార్థిని విచక్షణా రహితంగా కొట్టిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి








బాలల హక్కులను కాపాడాలి

బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 17(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని సిద్దార్థ ఐటిఐ కళాశాలలో డీజిల్ మెకానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పొన్నెబోయిన శివకుమార్ (17)ను, సిద్దార్థ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి విచక్షణా రహితంగా కొట్టడం చాలా దారుణమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఐటిఐ కళాశాలలో బాధిత విద్యార్థి శివ కుమార్ ను కొడారి వెంకటేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మైనర్ విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అరాచకాలు, ఆగడాలు ఎక్కువయ్యాయని, బూతు మాటలతో తిడుతూ..విద్యార్థులను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ఆయన ఆరోపించారు.ఐటిఐ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటే డబ్బులు వసూలు చేయడం,వార్షిక పరీక్షలు రాయడానికి డబ్బులు, చివరకు పాసైన తరువాత సర్టిఫికెట్ లు తీసుకోవడానికి కూడా ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. బాధిత విద్యార్థి గత వారం రోజులుగా కామెర్లతో అనారోగ్యంతో బాధపడుతున్నా, కనీసం మానవత్వం లేని ప్రిన్సిపాల్ కోపంతో కర్ర తో విచక్షణా కోల్పోయి శరీరం పై వాతలు వచ్చే విధంగా కొట్టడం బాలల హక్కుల ఉల్లంఘనగా మేము భావిస్తున్నామని ఆయన అన్నారు. మూడు మాసాల క్రితమే ఐటిఐలో చేరిన విద్యార్థి పదవ తరగతి మెమో తెమ్మని చెప్పినా,తేలేదనే కోపంతో, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అగ్రకుల అహంకారంతో, దొర పోకడలతో, నియంతృత్వ దోరణులతో విద్యార్థుల పట్ల,తల్లిదండ్రుల పట్ల కరంగా ప్రవర్తిస్తున్నాడని ఆయన ఆరోపించారు.మైనర్ విద్యార్థి శివ కుమార్ ను బూతు మాటలతో మానసికంగా హింసించడమే కాకుండా, శారీరకంగా గాయపరచిన ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అతన్ని బాలల హక్కుల చట్టం ప్రకారం శిక్షించాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

## కొమరం భీం ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి........లింగంగౌడ్ జాజుల



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

కొమరం భీం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.భీం 84వ వర్ధంతిని పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ జల్, జంగల్, జమిన్ కోసం, ఆదివాసుల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం అన్నారు.అటవీ హక్కుల సాధనకు నిరంతరం పోరాడారని కొనియాడారు.ఆదివాసీలు, గిరిజన కుటుంబాలపై జరుగుతున్న దౌర్జన్యాలు, వేధింపులపై పోరాడారు.11 గ్రామాలను సంఘటితం చేసి నాటి నిజాం రాజ్యంపై తిరుగుబాటు చేసి సంచలనం సృష్టించిన వీరుడు భీం అని అన్నారు.ప్రతి ఒక్కరూ భీంను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, రవీందర్ నరేష్, శ్రీను ప్రియ సునీత దివ్య జ్యోతి మమత నాగలక్ష్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్ పై దాడులకు దిగిన తెరాస నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి-ధనావత్ సిద్దు నాయక్



మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

ఈ రోజు, మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనవత్ సిద్దు నాయక్ గారు ప్రభుత్వ ఆసుపత్రిలో హరి ప్రసాద్ గారిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, సిద్దు నాయక్ హరి ప్రసాద్ విద్యార్థుల నాయకత్వానికి సంబంధించిన అనేక పోరాటాలను గుర్తు చేసి, ఆయనను ప్రశంసించారు.ధనవత్ సిద్దు నాయక్ గారు మాట్లాడుతూ, "దామరచర్ల మండలం పరిధిలోని ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగే దాడులను ఉపేక్షించమని హెచ్చరించారు. గతంలో కూడా గ్రామపంచాయతీ మీటింగ్‌లలో సర్పంచ్లపై దాడులు జరగడం వంటి సంఘటనలు జరిగాయి. రైతులు ధాన్యాన్ని సరైన మిల్లుల్లో అమ్మకుండా వేరే మిల్లుల్లో అమ్ముతున్నారని ఆరోపించి, దాని ప్రకారం దాడులు జరిగాయని తెలిపారు. ఈ పరిస్థితులు మామిళ్ళని అమ్మాలని చెప్పడం వంటి ఘటనలు కూడా ఉన్నాయి. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం."సిద్దు నాయక్ మరోసారి చెప్పారు, "దామరచర్ల మండలంలోని తండాల మరియు ఊళ్ళల్లో జరిగిన దాడులను కచ్చితంగా పరిశీలిస్తాం. మీ భరతం పడుతుందనే విధంగా ఈ దాడులను తట్టుకోవడం మీకు కష్టం అవుతుంది" అని వెల్లడించారు.

ప్రధాన సందేశాలు:

1. హరి ప్రసాద్ పై జరిగిన దాడులకు సంబంధించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి.2. ధనవత్ సిద్దు నాయక్ హరి ప్రసాద్ యొక్క పోరాటాలను గుర్తు చేసి, ఆయనను అభినందించారు.3. దాడులకు గురైన కాంగ్రెస్ కార్యకర్తల పట్ల మద్ధతు మరియు సంఘటనలను కచ్చితంగా ఖండించడం.4. తెరాస నాయకులపై తీవ్ర అభ్యంతరాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరం.

## న్యాయదేవతకు 'కళ్ల గంతలు' తొలగింపు.. చారిత్రాత్మక ఘట్టం-మారం శ్రీనివాస్

మిర్యాలగూడ అక్టోబర్ 17 (నిజం న్యూస్)




ఒక చేతిలో ఖడ్గం స్థానంలో రాజ్యాంగం ప్రతిమ ఏర్పాటు

బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో కొత్తగా రూపొందిద్దుకున్న న్యాయదేవతసుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో నూతన విగ్రహం ఏర్పాటు బ్రిటీష్ కాలం నాటి పేర్లు,గుర్తుల సవరణల నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులు, లీగల్ ఛాంబర్లు, సినిమాలలో కళ్లకు గంతలు కట్టి కనిపించే 'న్యాయ దేవత' విగ్రహం రూపు మారింది. కళ్ల గంతలను సుప్రీంకోర్ట్ తొలగించింది. అంతేకాదు న్యాయ దేవత ఒక చేతిలో ఉండే ఖడ్గం స్థానంలో రాజ్యాంగ ప్రతిని ఉంచింది. బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో విగ్రహాన్ని రూపొందించారు. ఈ మేరకు కొత్త విగ్రహాన్ని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో ఏర్పాటు చేశారు.భారతీయ న్యాయవ్యవస్థ చిహ్నానికి కొత్త రూపును తీసుకురావడమే లక్ష్యంగా ఈ కీలక మార్పులు జరిగాయి. తద్వారా 'చట్టం ఇకపై గుడ్డిది కాదు' అని సుప్రీంకోర్ట్ స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు అయింది. ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ చొరవ చూపించారు. మార్పుల అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.

## ఎస్టి వర్గీకరణ ను తక్షణమే చేపట్టాలి

కాన్స్టెన్సీ ఇంచార్జ్ అక్టోబర్ 17 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా హాలియా మండలం స్థానిక పంగవానికుంట గ్రామంలో సమావేశ అనంతరము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నందుకు మరియు ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పినది అలాగే తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు అసెంబ్లీలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పినారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అయిన తర్వాతనే ఉద్యోగాలలో పర్సంటేజ్ నిర్ణయిస్తామని చెప్పినారు వేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లను కూడా ఎస్సీ ఎస్టీ వర్గీకరణను బట్టి అమలు చేస్తామని చెప్పినారుతెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే జరిగిన తర్వాతనే సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలని తక్షణమే ఎస్టీ వర్గీకరణకు ఎస్సీ వర్గీకరణ మాదిరిగానే ఎస్టీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నియమించాలని కమిషన్ నియమించలేని పక్షంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తాము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ డిమాండ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్ వెలుగు నాగరాజు కందుల బుచ్చి రాములు మానుపాటి సతీష్ బైరు నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన నమిల కేదారి గౌడ్



రాజాపేట,అక్టోబర్ 17(నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు శ్రీను మరణించగా. గురువారం నిర్వహించిన అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు,స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్ 5000రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఉప్పల రమేష్, హరిబాబు, నరేందర్ శ్రీశైలం, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ జన్మదిన వేడుకలు



-ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద, సహృదయ వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకుల

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 17(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం భువనగిరి పరిధిలోని రాయగిరి గ్రామంలో సహృదయ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు జన పెళ్లి శ్యాంసుందర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత, నరసింహ చారి గారు భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం, భారతీయ జనతా పార్టీ నాయకులు కొండం ఉపేందర్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ఎదురుగాని సంతోష్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎండి.మహమ్మద్, బూర్గు మణికంఠ కార్యక్రమంలో పాల్గొని మాయ దశరథ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)నూతన అధ్యక్షురాలుగా చింతకింది శారద



చౌటుప్పల్,అక్టోబర్ 17(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ 2వ మహాసభ దొడ్ల అండలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మాసభకు ముఖ్యఅతిథిగా మహిళా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవ్వారి రామేశ్వరి,బట్టుపల్లి అనురాధలు పాల్గొని మాట్లాడుతూ.. మహిళలపై దాడులు,దౌర్జన్యాలు, చిన్నపిల్లని చూడకుండా కామంతో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులపై అధిక ధరల మోపుతున్నారని అన్నారు.రానున్న కాలంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలని చైతన్య పరుస్తూ,పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.అనంతరం మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలుగా చింతకింది శారద, కార్యదర్శిగా ఎండీ రేష్మ,దొడ్ల అండాలు, అర్షియా బేగం, కె.హేమలత,భారతమ్మ, భాగ్యలక్ష్మీ,చింతల రజిత,లలిత గార్లను ఎన్నుకున్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోదండరాం కు వినతి పత్రం - బీసీ నేత లింగంగౌడ్ జాజుల



మిర్యాలగూడ అక్టోబర్ 17(నిజం న్యూస్ ).

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో టిజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఉపకార వేతనాలు, ట్యూషన్ ఫీజులు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరేళ్లుగా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. సంవత్సరానికి 14లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు.ఫీజుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలేజీ యజమాన్యాలు కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సుల్లో సీట్లు వచ్చినా.. చదవలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలపై మొదటి ప్రాధాన్యతగా బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్,రవీందర్,నరేష్,ప్రియ, సునీత,దివ్య,జ్యోతి,మమత,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కావొద్దు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 17(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీని గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర,జాతీయ,ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ,గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనే విధంగా చూడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వా అధికారులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మోడల్ స్కూల్ నుంచి హైవే వరకు సిసి రోడ్ నిర్మించాలి

**ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ళ శ్రీనివాస్**

చౌటుప్పల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ జాతీయ రహదారి 65 వరకు సిసి రోడ్డు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు అనేక గ్రామాల నుంచి చౌటుప్పల్ లో విద్యను అభ్యసించే తరుణంలో ఆటోల్లో మరియు బైకులపై రావడం జరుగుతుందని,ఈ మట్టి రోడ్లలో గుంతలు ఉండడంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కావున సిసి రోడ్ నిర్మించాలని కోరారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మోడల్ స్కూల్ సందర్శించిన సమయంలో సిసి రోడ్ నిర్మిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగిందని, హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్న సిసి రోడ్డు పనులు ప్రారంభించలేదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి సీసీ రోడ్డు పనినులు పూర్తిచేయాలని కోరుతున్నామన్నారు. తక్షణమే సిసి రోడ్ పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్,మండల కమిటీ సభ్యులు జోగు విక్రమ్, చింతల మణికంఠ, రాము,మనీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,అక్టోబర్ 17(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డుకు ఎదురుగా ఉన్న 14వ వార్డులో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణాన పనులకు గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్,స్థానిక కౌన్సిలర్ సంధగల్ల విజయా సతీష్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, నాయకులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్య నారాయణగౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్,ఉష్కాగుల రమేష్ గౌడ్,చెవగోని వెంకటేష్ గౌడ్, తోర్పునూరి మల్లేష్ గౌడ్,తోర్పునూరి బాబు గౌడ్,తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్,ఇస్తారి గౌడ్,బొంగు రమేష్ గౌడ్,వర్కాల రవి గౌడ్,మరుపాక సైదులు గౌడ్,రాజపేట అశోక్ గౌడ్,వర్కాల పాండుగౌడ్, బావండ్లపల్లి స్వామి,మోగుదాల రాకేష్ గౌడ్,బత్తుల లత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమనుషుల ఒత్తిడితో .. వ్యక్తి ఆత్మహత్య



తూర్పు గూడెం లో ఘటన, చికిత్స పొందుతూ కృష్ణయ్య మృతి.

గ్రామంలో అల్ముకున్న... విషాద ఛాయలు.

కేసులో... పోలీసులే... పెద్దన్న పాత్ర

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో స్థానిక పెద్ద మనుషులు పంచాయితీ లో భాగంగా ఓ వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించగా అవమానానికి గురై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తూర్పు గూడెం గ్రామం కుమ్మరి కులానికి చెందిన తాడూరి కృష్ణయ్య33 అదే గ్రామానికి చెందిన కాసురా బోయిన రేణుకతో అక్రమ సంబంధం ఉన్నదని స్థానిక గ్రామ పెద్ద మనుషులైన చిట్యాల రాఘవరెడ్డి తొట్ల శ్రీనివాస్ చెల్లగుల్ల వెంకన్న చల్లగుల్ల రాములమ్మ అవిలయ్య లు, రేణుకతో కావాలని పోలీస్ స్టేషన్లో ఈనెల 15న ఫిర్యాదు చేయించారు. దీనితో మనస్థాపానికి గురై తన వ్యవసాయ భాగవద్దకు వెళ్లిన కృష్ణ పురుగుల మందు తాగి అపస్మారస్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబీకులు హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ఏరియా దావకానకు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 16 రాత్రి కృష్ణయ్య మృతి చెందాడు. కృష్ణయ్య జరిగిన సంఘటన మొత్తం రికార్డు చేసి సూర్యాపేట జడ్జికి ఇచ్చినట్లు సమాచారం. దీనితో భార్య అనిత పెద్దమనుషులు కావాలని తన భర్త పై అక్రమ సంబంధం ఉన్నట్లు మోపుతూ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారు. దీనితోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, పెద్ద మనుషులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనితో జరిగిన సంఘటనపై తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు పూర్తిస్థాయిలో విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా నేడు గ్రామాల్లో చిన్న చిన్న పంచాయతీలు లక్షల రూపాయలు ఏ కర్ణం పెట్టించి, ఆనందాలు పొందుతూ, డబ్బుల కోసం కక్కుర్తి పడడంతో అమాయక ప్రజలు మృతి చెందడం గమనార్వం. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కుటుంబీకులు, గ్రామస్తులు కోరుతున్నారు...

## బదిలీపై వెళ్తున్న గొలుసుల వెంకన్నకు ఘనంగా సన్మానం



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాజతండ(గుడితండ)లోని ఉపాధ్యాయులు గోసుల వెంకన్న గారు.317 జీవో బదిలీపై, తాళ్లసింగారం పాఠశాల వెళ్తున్న సందర్భంగా తోడు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక తుంగతుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీర నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు లాలు నాయక్, రవి, పార్వతి బిచ్చ గ్రామస్తులు పాల్గొన్నారు...

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరుతూ ..



తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

నాలుగో రోజుకు చేరిన డిగ్రీ కళాశాలల బంద్

కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట: ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ జూనియర్ వివిధ కళాశాలలో మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ టీపీడీపీఎంఏ డిగ్రీ కళాశాల బంద్ కు పిలుపునివ్వడంతో కళాశాల బంద్ గురువారానికి నాలుగో రోజుకు చేరింది. టిపి డిపిఎంఎ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ నుంచి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా డిగ్రీ, జూనియర్ కళాశాలకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి, అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి, నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల డైరెక్టర్ లు పిన్నం రవి, రాజశేఖర్, ప్రిన్సిపాల్ నగేష్, ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యంబాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవన భృతి కల్పించిన జమాతే ఇస్లామీ హింద్



హుజూర్ నగర్ అక్టోబర్ 17 నిజం చెపుతాం

హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్, శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న షేక్ యూసుఫ్ బీ భర్త లేట్ షేక్ అబ్దుల్లా అనారోగ్య కారణం చేత అవస్థలు పడుతున్న ఆమె కుటుంబ పరిస్థితిని వారి ఆర్థిక బాధలను తెలుసుకొని గురువారం జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ జమాతే ఇస్లామి హింద్ సంస్థ జిల్లా ప్రతినిధులతో మాట్లాడి వారి జీవన భృతికై ఒక తోపుడు బండితో పాటు హోటల్ నడుపుకొనుటకు అవసరమగు సామాగ్రిని వారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ నవాబ్ జాని, ఉస్మానియా మస్జీద్ మౌజన్ మహమ్మద్ సిరాజ్ భాయ్ పాల్గొన్నారు షేక్ యూసుఫ్ బీ కుటుంబ జీవన భృతి కొరకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ సాయం అందించడం పట్ల స్థానిక ముస్లిం సోదరులు,ముస్లీం పెద్దలు సంస్థ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ ని అభినందించారు.

## ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

తుంగతుర్తి అక్టోబర్ 17 నిజం చెపుతాం

రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలోని తిమ్మాపురం, వర్ధమానుకోట, అన్నారం తిరుమలగిరిలోని ఐకెపి కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలిదళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు అని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా నాయకులు సోమిరెడ్డి, వైసి ఎంపీపీ సుంకర జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్ .



భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

సూర్యాపేట జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు.

### హెూంగార్డ్ కుటుంబాలకు ఆర్థిక చేయూత.

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా హెూంగార్డు విభాగం నందు పని చేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్ లు ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు హెూంగార్డు కుటుంబాల సంక్షేమం లో భాగంగా ఆర్థిక చేయూత గా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఈరోజు తన కార్యాలయం నందు నగదు చెక్కులు అందించారు. మరణించిన హోంగార్డ్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఈరోజు హెూమ్ గార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగినది. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ నరసింహ చారి, ఏ ఓ మంజు భార్గవి, పోలీసు సమంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ ఐ అశోక్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతాం న్యూస్

ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయం నందు మహర్షి చిత్రపటానికి ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ నరసింహ, అధికారులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమం నందు డీసీర్బ్ డీఎస్పీ మట్టయ్య, ఏ ఓ మంజు భార్గవి, ఆర్ ఐ లు నారాయణ రాజు, నరసింహ, సెక్షన్ సూపరింటెండెంట్ లు, డీపీవో , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీ.ఎస్. యుటి.ఎఫ్.- నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ కార్యక్రమం.



నేరేడుచర్ల అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలంలో నల్గొండ,వరంగల్, ఖమ్మం , టీచర్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్లి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టి. ఎస్ .యుటి .ఎఫ్ .ప్రధాన కార్యదర్శి: .అనిల్ కుమార్ ప్రారంభించినారు. అనంతరం బిసి గురుకుల పాఠశాల రామాపురంబీ బీసీ గురుకుల పాఠశాల గుడుగుంట్ల పాలెంబీ జడ్పీహెచ్ఎస్ చింతకుంట్లబీ జడ్పిహెచ్ఎస్ మేడవరంబీ జడ్పిహెచ్ఎస్ సోమవరంబీ జడ్పీహెచ్ఎస్ దాచారంబీ జెడ్పిహెచ్ఎస్ పెంచికల్ దిన్నె బీ జడ్పిహెచ్ఎస్ దిర్శించర్లబీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల లలో ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు శ్రీనయ్య ప్రధాన కార్యదర్శిఅక్కయ్య బాబు జిల్లా మాజీ కార్యదర్శి వెంకటేశ్వర్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుపరశురాంనరసింహారావు .వెంకటేశ్వరరావు .కృష్ణయ్య. రషీద్ ఖాన్బీ వీరబాబుబీ జానయ్య యాదగిరి .అన్నపూర్ణ హసరన్ మేడం తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకవీడు మండలం తహసిల్దార్ కరుణాకర్.



పాలక వీడు అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్):

జానపహాడ్ గ్రామంలో ఐకేపీ (వరి ధాన్యం కేంద్రం ) ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కరుణాకర్ కార్యక్రమం లో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాజీ జడ్పీటీసీ మోతిలాల్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింరావ్ మండల ఏపిఎం ఏ.ఈఓ. గోపి స్వయం సహాయక సంఘం సభ్యులు ఉమా జ్యోతి గ్రామ కార్యదర్శి వెంకట్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు శ్రీకాంత్ చంటి మల్లేష్ రాంనర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతాం న్యూస్

హైడ్రాతో కుదేలైన రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం చిన్నాభిన్నమైందని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెంబర్లు ఉన్నటువంటి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిత్యం కార్యాలయ పనుల నిమిత్తం వచ్చేటువంటి ప్రజలకు మంచినీటి వసతి, కూర్చోవడానికి కుర్చీలు లేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వం నూతన బిల్డింగును నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తేవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్క్ పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ మందాడి గోవర్ధన్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు

## లింగాల లో ఉచిత గాలి కుంటూ నివారణ టీకా

%పెన్ పహాడ్ అక్టోబర్ 17 నిజం చెబుతాం:

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలి కుంటూ నివారణ కార్యక్రమం లొ గురువారం లింగాల గ్రామం లొ రైతు ల నుండి విశేషా స్పందన వచ్చినదని మండల పశు వైద్యాధికారి ఏ వెంకన్న అన్నారు కార్యక్రమం లొ 25 తెల్ల పశువులకు 340 గేదలకు ,టీకాలు వేయటం జరిగింది ఆయన తెలిపినారు ఈ కార్యక్రమం లొ మండల పశు వైద్యఅధికారి డా. వెంకన్న, సిబ్బంది గోపాలమిత్రలు మహబూబ్ అలీ, నగేష్, సైదులు, మై బిల్లి, మాతంగి సైదులు, పాల్గొన్నారు.

## వడిగా శ్రీరామ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు

అనంతగిరి,అక్టోబర్ 17(నిజంచెపుతాం న్యూస్ )

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన వడిగా శ్రీరాం ను కోదాడ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జి శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ వారిని కలిసి పరామర్శించినారు.అనంతరం మాట్లాడుతు ప్రభుత్వాలు చేస్తున్న పనులకు సంభందించి అధికారులను అడిగితే అధికార పార్టీ నాయకులు అది జీర్ణించుకోలేక వారిపై అక్రమ కేసులు బనాయించి దారికి అడ్డుకాసి ప్రతిపక్ష నాయకుల మీద ప్రతిదాడులకు దిగడం సమంజసం కాదు. పోలీస్ అధికారులు కుడా ఏమిపట్టనట్టుగా అధికార పార్టీ నాయకుల కొమ్ముకాస్తున్నారు. అక్కడ జరిగే పరిస్థితులు పరిశీలించకుండానే దాడి జరిగిన వ్యక్తిపై అక్రమంగా కేసులు పెట్టి అధికార పార్టీ నాయకులను వదిలేసి కేసులు లేకుండా చోద్యం చేస్తున్న పోలీస్ వ్యవస్థపై మండిపడ్డారు. కార్యక్రమంలో అనంతగిరి బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు %వీణ% అఫ్జల్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,కల్వకుంట్ల బిక్షం,మాజీ ఎంపీటీసీ మట్టపల్లి సైదులు,మొజేష్, వెంకటప్పయ్య,రామినేని పూర్ణచందరరావు,బెల్లంకొండ ఏడుకొండలు,శివ, నల్ల రామిరెడ్డి,నల్ల సైదిరెడ్డి,దాసి వెంకన్న,మాజీ సర్పంచులు గడ్డయ్య,వై వెంకన్న మరియు చనుపల్లి గ్రామశాఖ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మహమ్మదాపురంలో టీబీ నిర్ధారణ పరీక్షలు



పెన్ పహాడ్ అక్టోబర్ 17 నిజం చెప్పుతాం:

మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన క్యాంపులో హెచ్ఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. టీబీ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ క్యాంపులో అనుమానిత కేసులు పదిమందిని గుర్తించి వారి నుండి శాంపిల్ సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హేల్త్ సూపర్ వైజర్ జానకమ్మ, ఏఎన్ఎం నాగలక్ష్మి, ప్రిన్సి, ఆశాలు ఇందిర, నాగలక్ష్మి, విజయ, రేణుక, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్రాభిషేకం పండగలా జరుపుకోవాలి


హుజూర్ నగర్ అక్టోబర్ 17 నిజం చెపుతాం

స్వచ్ఛందంగా మహిళ భక్త సేవకుల కమిటీలు హుజూర్ నగర్ పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఈ నెల 27 న నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమం ఊరి పండగ ల జరుపు కోవాలని మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు పోలిశెట్టి. లక్ష్మీనరసింహ రావు, ఇరుగంటి నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపం లో మహా రుద్రాభిషేకం నిర్వహణ కు మహిళ భక్త సేవకుల కమిటీలు ఏర్పాటు చేశారు. లోక కళ్యాణార్ధము 27 న మన హుజూర్ నగర్ లో నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని, బంధువులు స్నేహితులను ఆహ్వానించి మహా రుద్రాభిషేకం లో పాల్గొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు యడ్ల విజయ్ కితా సుధాకర్ , గుండా శ్రీనివాస్ ఏలూరి రాంబాబు, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ ,ఆంజనేయస్వామి గుడిచైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ,వర్తక సంఘం చైర్మన్ వీరమల్ల నరసింహ రావు,ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఓరుగంటి నరసింహారావు,బోనాల నారాయణరావు సేవా కమిటీ మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రేణుక నాగలక్ష్మి, మంత్రీ ప్రగడ గిరిజా కుమారి శోభ, రమణ ,ఝాన్సీ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు.....

సి యం కప్ -2024 టార్చ్ ని వెలిగించి ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్..



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతా%శీ% న్యూస్

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సి యం కప్ -2024 టార్చ్ ని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఓలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తేచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడ లకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కలెక్టర్ తెలిపారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేత కొరకు నినాదం తో క్రీడా కారులతో సి యం కప్ -2024 టార్చ్ ని రాష్ట్రమంతా పర్యటన చేస్తున్నారని తెలిపారు.సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీ ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు తీశారు.ఈ కార్యక్రమం లో రేజిలింగ్ కోచ్ నందకిషోర్, నోడల్ అధికారి మధు , స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ అధికారిబ ఆర్ కె బోస్ , చీఫ్ అట్లేటిక్ కోచ్ యం డి గౌస్ ,డి వై ఎస్ ఓ రామ చంద్రరావు,అదనపు ఎస్ పి జనార్దన్ రెడ్డి,క్రీడా కారులు,పి ఈ టి లు, ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## అండర్ 14 బాల్ బ్యాట్మెంటన్ జిల్లా పోటీలకు ఎంపికైన సెయింట్ థామస్ విద్యార్థులు.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు షటిల్ బ్యాట్మెంటన్ అండర్ 14 స్కూల్ గేమ్స్ పోటీలలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచారని, వీరిని రేపు జరగబోవు జిల్లా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మేరీ థామస్ గురువారం మీడియాకు తెలిపారు. 8వ తరగతి జి సాహితి,7వ తరగతి ఖుషి సింగ్ విద్యార్థులను అధ్యాపక బృందం ,విద్యార్థులు అభినందించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చిన పి ఈ టి అర్జునురావు ను ప్రిన్సిపల్ మేరీ థామస్ ప్రత్యేకంగా అభినందించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీనీ కల్పించాలి: "“ఎన్ఎఆర్ఎ”



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని జిల్లాల్లో అమలు జరిగేలా చూడాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి వినతి పత్రం గురువారం అందజేసారు..ఈ సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది కూడా అందని పరిస్థితి నెలకొంది. జీతభత్యాలు లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు పిల్లల పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో లేరు. ఈ కార్యక్రమంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మక్కెన సురేంద్రబాబు, ఖాదర్ వలీ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సురేష్, ముక్తార్, నల్లూరి ప్రదీప్ కుమార్, జయరాజు, పి వెంకటేశ్వర్లు, కోటయ్య, జయప్రకాష్, ఉన్నారు..

## వర్షపునీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టండి: కమిషనర్ రమేష్ బాబు





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పురపాలక సంఘంలో గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పలు వార్డుల్లో పర్యటించారు. అకాల వర్షాలకు వార్డుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలు రోగాల బారిన పడతారని తక్షణమే వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువల్లో సిల్ట్ తొలగించి బ్లీచింగ్ సున్నం చల్లాలని సూచించారు. వీధి వ్యాపారులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైన్ షాప్ లోచ్చిన వారిని బెదిరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు...!

జం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17: నియంతృత్వ ధోరణిలో ఎక్సైజ్ శాఖ అధికారులు నడచు కొంటున్నారు. మీ వ్యాపారం ఆరు “ఫుల్ “ మూడు “ఆఫ్” లు గా కొనసాగాలంటే, కూటమి ముఖ్యనేతల ఆశీస్సులు, అందండలు ఉంటేనే సాధ్య పడుతుందని కొత్తగా వైన్ షాప్ లోచ్చిన, వారిని, ఎక్సైజ్ అధికారులు పిలిపించి చెబుతున్నారట..ఎమ్మెల్యే లను, మంత్రులు ను కలవమని, లేకుంటే మీకు చాలా నష్టం కలుగుతుందని హెచ్చరిస్తున్నారట.. వారు అధికారపార్టీ ఎమ్మెల్యే లు..... వారిని కలిసి మాట్లాడుకోండి.. లేదంటే మీకు ఇబ్బందులు ఎదురవ్వుతాయని బెదిరింపు ధోరణిలో నడుస్తూ, మీ ఇష్టం అని పరోక్షంగా బెదిరిస్తున్నారట...లాటరీ పద్ధతి ద్వారా వైన్ షాప్ లోచ్చిన వారిలో, ఎక్కువ మంది వైసిపి సానుభూతి పరులే ఉండటంతో, అధికార ఎమ్మెల్యే లు, మంత్రులుకు, ఆర్థికంగా కలిసి రాబోతుందట...సొంత వారిని ఎక్కువ డిమాండ్ చేయలేము.. వైసిపి పార్టీ వారిని బయపెట్టవచ్చు.. బెదిరించ వచ్చు అని వారి నమ్మకం... కొన్ని జిల్లాలలో, లాటరీ పద్ధతి ద్వారా కూడా, సిండిగేట్ గా ఏర్పడిన వారికి బాగా కలిచొచ్చింది.. వైన్ షాప్ లు ఎవ్వరికీ వచ్చినా, అధికారం పంట పండబోతుంది.. వాటలు, భాగస్వామ్యాల ఒప్పందాలు కూడా కుదురుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ముందు ముందు లిక్కర్ వ్యాపారాలు, అధికారం ప్రతినిధులుకు, అదనంగా, ఆర్థికంగా ఎంతెంత లబ్ది చేకూరనుందో అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అమలాపురం కలెక్టరేట్ లో వాల్మీకి జయంతి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17: రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి ధన్యజీవి అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను అమలాపురం కలెక్టరేట్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో నివాళ్ళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రత్నాకరుడు అనే దారి దోపిడీలు చేస్తున్న వ్యక్తి నారదుని వల్ల వాల్మీకి మహర్షిగా పరివర్తనం చెంది రామాయణాన్ని రచించి ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించారన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలు, ఆలోచనలు త్రికర్ణశుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయణం నిత్యజీవన పారాయణమని, ఆధ్యాత్మిక స%శీ%పద అని అన్నారు. రామాయణం రచన చేసిన వాల్మీకి మహర్షి దన్యజీవన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టీ వి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతోత్సవాలను నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు. వాల్మీకి ఎటువంటి పెద్ద చదువులు చదవకపోయినా రుషుల ద్వారా జ్ఞానోదయం పొంది వేలాది శ్లోకాలతో రామాయణాన్ని రచించారన్నారు. వాల్మీకులందరూ వాల్మికిని ఆదర్శంగా తీసుకుని, చదువును ఆయుధంగా ఎంచుకొని రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ల ద్వారా ఉన్నతంగా జీవించాలన్నారు. ఈ వేడుకల్లో తాళ్ళరేవు చెందిన శీలం శ్రీను వాల్మీకి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, చూపరులను అలరించాడు. ఆ బాలుడిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, సహాయ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దొర, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్ రాధా కృష్ణ , విజయ్, సాయిరాం జానకి, అనురాధ, కామేశ్వరి కలెక్టరేట్ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

## మనం యుద్ధం చేసేది చంద్రబాబుతోనే కాదు..ప్రజా సమస్యలపై....!



- -
-

వైసీపీ వర్క్షాప్‌లో జగన్ కీలక వ్యాఖ్యలు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17: ఏపీలో ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండంఅంటూ వైసీపీ పార్టీ అధినేత కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వం వద్దు అని ప్రజలే అంటున్నారు అంటూ ఆయన సమావేశంలో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుంది.. పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశమని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్క్ షాప్ లో జగన్ పాల్గొని మాట్లాడారు. 15ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగింది. కాకపోతే మనం ఆర్గనైజ్డ్ గా యుద్ధం చేస్తున్నామా లేదా అనేది చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుంది. అప్పుడే మనం రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఎఫెక్టివ్ గా ఉంటామని జగన్ సూచించారు. కూటమి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ నేతలకు, వారి అనుచరులకు ప్రతినియోజకవర్గంలో 10 పేకాట క్లబ్ లు నడుస్తున్నాయి. ఎవరు ఏం చేయాలన్నా ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిందే. డబ్బు ఇవ్వకపోతే వ్యాపారమే లేదు. పోలీసుల సహాయంతో బెదిరిస్తున్నారని కూటమి పార్టీల నేతలపై జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొప్పాక గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానం, తాగునీరు కలుషితం



గత వైకాపా ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతికి నోచుకోలేదు. మౌలిక సదుపాయాలైన తాగునీరు, డ్రైనేజీల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గత ఐదేళ్లుగా కొప్పాక గ్రామంలో పరిస్థితులు అధ్వానంగా మారాయి. గుంతల రహదారులు, అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలు,సక్రమంగా అందని తాగు, సాగునీరు, వెలగని దీపాలు.. ఇలా గ్రామంలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి ఆర్థిక సంఘం నిధులే దిక్కు. ఈ నిధులను వైకాపా ప్రభుత్వం దారి మళ్లించడంతో గ్రామ ప్రగతి పడకేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటారని ప్రజలుఆశిస్తున్నారు.

ఏలూరు అక్టోబర్ 17( నిజం పత్రిక ప్రతినిధి : దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కొప్పాక గ్రామ పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్యం క్షీణించి ప్రజలు రోగాల బారిన పడతావేమోనని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలోని ఓహెచ్ ఆర్ ట్యాంక్ నెలల తరబడి పరిశుభ్రతకు నోచుకోక తాగునీటి కొళాయిల ద్వారా తాగునీరు మురికిగా వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఓ హెచ్ ఆర్ ట్యాంక్ చుట్టూ అపరిశుభ్రత వాతావరణం నెలకొని ఉన్నా తాగునీటి సరఫరా విభాగం చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం15 రోజులకోసారి ఓ హెచ్ ఆర్ ట్యాంకును సుభ్రపరచి, తదుపరి శుభ్రపరిచే తేదీని ట్యాంకు వద్ద బోర్డుపై నమోదు చేయాల్సి ఉంది. ట్యాంక్ ఆపరేటర్ ట్యాంక్ నింపే మోటార్ ను ఆన్ చేసి వెళ్ళిపోతున్నాడని, దీనివల్ల నీటి వృధా జరుగుతోందని పరిసరాల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. పైపుల ద్వారా నీరు పైకి ఎక్కే క్రమంలో పైపులు పగిలిపోయి ట్యాంక్ నిండిన మోటర్ ను ఆఫ్ చేసే ఉద్యోగి నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడంతో నీరు వృధాగా పగిలిన పైపుల ద్వారా పాడుబడిన బావిలోకి పోతుంది. కార్యదర్శి వివరణ: ఈ విషయమై కొప్పాక ఇన్చార్జి కార్యదర్శిని వివరణ కోరగా సమస్య నా దృష్టికి వచ్చిందని, పారిశుద్ధ్య కార్మికులను,తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా,గ్రామస్తులకు పరిశుభ్ర తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతానని వివరణ ఇచ్చారు.

## కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను విచారించాం



ముందుగా సిద్ధం చేసుకున్న 38 ప్రశ్నలు అడిగాం - చాలా ప్రశ్నలకు గుర్తు లేదనే సమాధానం ఇచ్చారు గత ప్రభుత్వంలో సజ్జల సలహాదారుగా ఉన్నారు

మా వద్ద ఉన్న ఆధారాలతో సజ్జలను ప్రశ్నించాం సజ్జలను ఫోన్ అడిగినా ఇవ్వలేదు

విచారణకు సజ్జల రామృష్ణారెడ్డి సహకరించలేదు మా ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలు ఇచ్చారు ఘటన జరిగిన రోజు తాను అక్కడ లేనని చెప్పారు

ఈ కేసులో సజ్జల పాత్ర ఉన్నట్లు మా వద్ద ఆధారాలున్నాయి - మూడు నెలలుగా ఈ కేసును విచారించాం- కేసు దర్యాప్తు దాదాపు చివరకు వచ్చింది - చాలా మంది నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందారు - దీనివల్ల కేసు విచారణ వేగంగా జరగట్లేదు

నిందితులను అరెస్ట్ చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుంది - కేసును ప్రభుత్వం సీఐడీకి ఇచ్చింది - ఉత్తర్వులు రాగానే విచారణ దస్త్రాలను సీఐడీకి ఇస్తాం : మంగళగిరి సీఐ శ్రీనివాసరావు.

## వీఐపీల భద్రత వీధుల నుంచి ఎన్ఎస్జీ కమాండోల ఉపసంహరణ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17:వీఐపీల భద్రత వీధుల నుంచి ఎన్ఎస్జీ కమాండోల ఉపసంహరణ

వీఐపీల భద్రత విధుల నుంచి నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్జీ) కమాండోలను ఉపసంహరిస్తూ కేంద్రం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. దేశంలో భద్రతా పరంగా అధిక ముప్పు కలిగిన 9 మంది వీఐపీల వద్ద వారు విధుల్లో ఉన్నారు. కాగా నవంబర్ నుంచి ఆ 9 మంది హై-రిస్క్ వీఐపీల భద్రతను సీఆర్పీఎఫ్‌కి అప్పగిస్తున్నట్టు కేంద్ర హోంశాఖ వర్గాలు బుధవారం వెల్లడించాయి. సిఆర్పిఎఫ్, ఎన్ ఎస్ జి భద్రత బలగాలు విధుల్లో చేసిన మార్పులు నెలరోజుల్లో పూర్తి అవుతాయని కేంద్రం తెలిపింది.

## ఏపీ క్యాబినెట్ లో కీలక నిర్ణయాలులి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 17: అమరావతిలోని సచివాలయంలో బుధవారం మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా జరిగింది. మంత్రివర్గంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కూలంకషంగా చర్చ జరగ్గా.. కొన్ని విషయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు కొన్ని సూచనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు కొన్ని గంటల పాటు మంత్రిమండలి కి సంభందించిన కీలక నిర్ణయాలను వివరించారు. వివిధ శాఖలు రూపొందించిన నూతన పాలసీలపై ప్రభుత్వ శాఖలు ఇచ్చిన కీలక ప్రతిపాదనలపై మంత్రివర్గం చర్చించింది. రాష్ట్రంలో పునరుద్పాదక విద్యుత్, పంప్డ్ స్టోరేజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ లాంటి వనరుల వినియోగం పెంచేలా ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0పై చర్చించి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పన, పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసే విధంగా పారిశ్రామిక పాలసీ 4.0ని రూపొందించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ పైనా రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించారు. 2030 నాటికి ఇంటింటికీ ఓ పారిశ్రామిక వేత్త అనే అంశంతో నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్ని ప్రోత్సహించేలా కొత్త పాలసీపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలిపారు. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్స్ నియంత్రణ, ధరల నియంత్రణ, ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీల నియామకం పైనా కేబినెట్ లో చర్చించినట్లు తెలిపారు.

## భారతీయుల ఆధ్యాత్మిక గుండె చప్పుడు వాల్మీకి మహర్షి -మంత్రి దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా (ఉండ్రాజవరం)అక్టోబర్ 17..నిజం చెపుతాం న్యూస్.

ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తొలుత వేటే జీవనాధారంగా బతికి, అనంతరం ఆధ్యాత్మిక బాట పట్టి,రామాయణం లాంటి మహా గ్రంధాన్ని అందించిన ప వాల్మీకి మహర్షి భారతీయుల ఆధ్యాత్మిక గుండె చప్పుడు అని కొనియాడారు. ఒక సామాన్యుడు సరస్వతి కటాక్షంతో అసామాన్యుడిగా మారిన ఉదంతానికి వాల్మీకి మహర్షి చరిత్ర తార్కాణం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "ఉల్లాస్"లో ఇచ్చిన లక్ష్యాలు సాధించాలి



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 17(నిజం చెపుతాం ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉల్లాస్" కార్యక్రమం కింద ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వయోజన విద్య నోడల్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో 23 వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే కార్యక్రమ లక్ష్యమన్నారు. ఇందుకోసం మండల, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులని నియమించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇచ్చిన లక్ష్యాలలో అన్ని మండలాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో వయోజన విద్య నోడల్ అధికారి టి.వైకుంఠరావు, డిఆర్డిఎ, డ్వామా పీడీలు వై. సత్యం నాయుడు, రామచంద్రరావు, సీడీపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చరవాణి అధిక వాడకం విద్యార్థులకూ శాపం



పార్వతీపురం అక్టోబరు 17(నిజం చెపుతాం ప్రతినిధి) : నయనం ప్రధానం అన్న సూక్తి తో వాటికి ఎనలేని ప్రాధాన్యం ఉంది. కంటిచూపు బాగుంటేనే ప్రపంచం లో దేనినైనా సాధించగలం. అయితే ప్రస్తుతం చరవాణి హవా సాగుతుండడంవల్ల పిల్లల్లోనూ దృష్టి లోపాలు అధికంగా వున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థుల ఐ స్క్రీనింగ్ కార్యక్రమము లో వెల్లడైంది. ఆగస్టు ఒకటవ తేది నుండి ప్రారంభమైన ఈ కంటి పరీక్షల కార్యక్రమము అక్టోబర్ ముప్పై ఒకటవ తారీఖు వరకు జరగనున్నాయి. రాష్ట్ర అందత్వ నివారణ సంస్థ ఆదేశాలమేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా ఆప్తల్మిక్ అధికారులు, ఆప్తలమిక్ సహాయకులు బృందాలుగా ఏర్పడి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పరీక్షలుపూర్తి చేసిన పాఠశాలలు.... 264

నేత్ర పరీక్షలు చేసుకున్న విద్యార్థులు..... 51115

కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థులు.....1734

ఉన్నత శ్రేణి చికిత్సలు కోసం రెఫరల్ విద్యార్థులు.....16

కరోనా సమయంలో బడులకు సెలవులు ఇవ్వడం, ఆన్లైన్ తరగతులు నిర్వహించడం పిల్లల చరవాణి ఉపయోగం అధికం అవ్వడం ఇంటికి చేరినతరువాత గేములు,రీల్స్, సినిమాలు చూడడానికి చరవాణినే వినియోగిస్తున్నారు. ఎక్కువ సమయం సెల్ ఫోన్ స్క్రీన్ చూడటం వల్ల అధికంగా దృష్టి దోషాలు వస్తున్నట్లు గుర్తించారు. ఇంకా మరికొందరు తల్లిదండ్రులే పిల్లల చేతికి చరవాణిలు ఇవ్వడం,పిల్లల ఏడుపు మానిపించడానికి సైతం చరవాణి చూపడం అధిక వినియోగ%శీ% దృష్టి లోపానికి ప్రధాన కారణం. గంటల తరబడి చరవాణి వాడకం మరోవైపు పోషకాహారం తీసుకోకపోవడం కారణంగా దాని ఫలితం కళ్ళపై తీవ్రప్రభావం వల్ల కంటి చూపు దెబ్బతింటోంది.అందుకే రాష్ట్ర ప్రభుత్వం బడిపిల్లలకు కంటిపరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలు వున్నవారికి కళ్లజోళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. సమస్య ఎక్కువగా వున్నవారికి శస్త్ర చికిత్సలు చేయించాలనేది ప్రభుత్వ లక్ష్యం.తల్లిదండ్రులు సైతం పిల్లలపై దృష్టిసారించి చరవాణి వినియోగం అత్యవసరమైతేనే ఉపయోగించేలా మరియు పౌష్టికాహారం అందించి వైద్యుల సూచనలు పాటించి దృష్టి దోషాన్ని నివారించుకోవాలని సూచిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడిపిల్లలకు కంటిపరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలు వున్నవారికి కళ్లజోళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. సమస్య ఎక్కువగా వున్నవారికి శస్త్ర చికిత్సలు చేయించాలనేది ప్రభుత్వ లక్ష్యం.తల్లిదండ్రులు సైతం పిల్లలపై దృష్టిసారించి చరవాణి వినియోగం అత్యవసరమైతేనే ఉపయోగించేలా మరియు పౌష్టికాహారం అందించి వైద్యుల సూచనలు పాటించి దృష్టి దోషాన్ని నివారించుకోవాలని సూచిస్తున్నారు.



మన్యం జిల్లాలో జరుగుతున్న పాఠశాల విద్యార్థుల నేత్ర పరీక్షలు కార్యక్రమము ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో అక్టోబర్ నెలాఖరువరకు నిర్వహించి మెల్లకన్ను మరియు అంతరకుసుమం(గాయాలవలన వచ్చే) వున్నవారిని గుర్తించి మెరుగైన శస్త్ర చికత్సలతో కంటిచూపును మెరుగుపరచడానికి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులలో నిర్వహిస్తామని, అలాగే సాధారణ వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.జీరు నగేష్ రెడ్డి,జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి



జిల్లాలో జరుగుతున్న పాఠశాల విద్యార్థుల కంటిపరీక్షలు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులలో అందత్వాన్ని నివారించడమే ప్రభుత్వ లక్ష్యంగా అద్దాలు అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుంది.డా సుకుమార్ బాబు,జిల్లా అందత్వ నివారణ అధికారి పార్వతీపురం మన్యం జిల్లా

## అనంతపురం: భారీ వర్షాలకు పొంగిపొలుతున్న చెరువులు



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 17:

అనంతపురం, సత్యసాయి జిల్లాలను వర్షం వీడటం లేదు. మూడు రోజుల నుంచి జోరు వానలు పడుతున్నాయి. జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పుట్టపర్తి పరిధి కోవెలగుట్టపల్లి వద్ద ఆర్డిటి నిర్మించిన చెక్ డాం గురువారం మరువపారుతోంది. సోమేదపల్లి, ధర్మవరం, బుక్కపట్నం చెరువులో జిలకర అంతరించుకున్నాయి. గురువారము మరియు శుక్రవారము వర్షం పడే అవకాశం ఉండడంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవ ప్రకటించిన విషయం తెలిసిందే.

## మార్చి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ బి కే

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 17

అనంతపురం పట్టణం గుత్తి రోడ్డులోని బల్ల ఫంక్షన్ హాల్లో మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి హాజరయ్యారు.జిల్లా ప్రజలకు ఆయన వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఎంపీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## ఏకలవ్య ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పీఓ



పార్వతీపురం, అక్టోబర్ 17(నిజం చెపుతాం ప్రతినిధి) : మక్కువ మండలం అనసభద్రలోని ఏకలవ్య ఆదర్శ వసతి పాఠశాలను పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి, పనులు త్వరగా చేయాలని ఇంజినీరింగ్ అధికారులును ఆదేశించారు. వంట గదిని తనిఖీ చేసి, ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్బంగా విద్యా ప్రమాణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థులకు అందించే భోజన సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారం గురించి ఆరా తీశారు. మంచి విద్య, ఆహారం అందిస్తున్నట్లు విద్యార్థులు తెలియ జేయడంతో పిఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు, ఇంజినీరింగ్,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబర్



17 : ఆధ్యాత్మిక జ్ఞాని, తాత్వికుడు మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ బి. పద్మావతి పూలమల్లలు వేసి నివాళు లర్పించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఐ టి డి ఏ పి ఓ, వి.అభిషేక్ , సహాయ ప్రాజెక్ట్ అధికారులు వి.ఎస్ ప్రభాకర్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డి.వి.ఆర్.ఎం రాజుమహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. మానవ జీవితానికి అనువైన విధంగా వాల్మీకి రామాయణాన్ని రచించి ఎన్నో విషయాలపై మహత్తర సందేశాన్ని అందించారని గుర్తు చేశారు. కారణ జన్ముడిగా నిలిచిన ఆయన రామాయణం నిలిచినంత కాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఐటీడీఏ అకౌంట్ అధికారి శ్రీనివాస్ కుమార్, ఐటిడిఎ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కాఫీ ఘుమఘుమలు అద్భుతం



మన్య తోరణం ఎఫ్ పి ఓ సందర్శన

లి కాఫీ పొడి తయారి పరిశీలన

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 17: గిరిజన కాఫీ ఘుమ ఘుమలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని గెడ్డం పుట్టు గ్రామంలో ఉన్న మన్య తోరణం రైతు ఉత్పత్తి దారుల కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ను గురువారం సందర్శించారు. కాఫీ పళ్ల సేకరణ, పల్పింగ్, క్యూరింగ్, రోస్టింగ్, గ్రైండింగ్, కాఫీ పొదరు తయారీ, కాఫీ డికాక్షన్ తయారు, కాఫీ కలుపుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం కాఫీ కమ్మదనాన్ని రుచి చూసి తయారీ దారులను అభినందించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ మార్కెటింగ్ విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గిరిజన కాఫీని విస్తరించడానికి ప్రమోట్ చేయడానికి 50 మంది గిరిజన యువకులకు శిక్షణ అందించాలని అన్నారు. కాఫీ ఉత్పత్తదారులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేస్తామని అన్నారు. కాఫీ రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గిరిజన రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన కాఫీ పళ్లను మాత్రమే సేకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాఫీ బోర్డు ఉప సంచాలకులు సమాల రమేష్ మన్యతోరణం రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి దూరు వెంకట రమణ, తుంపాడ, గెడ్డంపుట్టు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుక



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 17

జీకే వీధి మండలం దారకొండ ఏనుగుబైలు గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం వద్ద స్థానికులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ నడిగొట్ల.రాజు వాల్మీకి మహర్షి విశిష్టతను తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అల్లూరి జిల్లా సంయోజక్ గొర్లె.గణేశ్వర రాజు,మండల సంయోజక్ కొర్ర.రాము,గురు ధర్మపత్ని గొరగలి.లక్ష్మి,మాజీ సర్పంచ్ గొర్లె.రాజు యేసువారరావు,వనవాసి మండల మహిళా కార్యకర్త ఆడారి.సుహాషిణి, పాస్టర్ దుమంతి.సుందర్ కుమార్ ,జిల్లా బి సి సెల్ అధ్యక్షుడు పిల్లా.సత్యనారాయణస్థానికులు పాల్గొన్నారు.

## రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలకి ఘన నిలవాలి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 17

అనంతపురం నగరంలో స్థానిక శ్రీనివాస్ నగర్ బాలాజీ కళ్యాణ్ మండపం నందు శ్రీకృష్ణదేవరాయలకు ఘనంగా నివాళి అర్పించినారు . ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు మున్నా నగర్ తొండపునాటి. రమేష్ రాయల్, గౌరవ అధ్యక్షులు బళ్లారి వెంకట రాముడు, గౌరవ అధ్యక్షులు పాముదాయ్ వెంకటేశు, ట్రెజర్ కోనేటి సాయి ప్రసాద్, కార్యనిర్వక్కులు, సభ్యులు పవన్ కుమార్, రామాంజనేయులు, కృష్ణమూర్తి, సాయి ప్రసాద్, పెద్దన్న, మధు, రవి, గురుమూర్తి, లక్ష్మన్న, రామకృష్ణ,ఆవుల రామ్మోహన్,దినేష్,వెంకీ,భరత్,రామకృష్ణ మరియు బలిజ కులస్తులు పాల్గొన్నారు

## అధికారులు చొరవ తీసుకొని దారకొండ అల్లూరి పార్కుని బాగు చేయండి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 17

గూడెం కొత్త వీధి మండలంలో దారకొండలో శ్రీ శ్రీ దారాలమ్మ తల్లి గుండం వద్ద అల్లూరి పార్క్ ని శ్రీ దారాలమ్మ తల్లి ప్రధాన అర్చకుడు సాగిన నారాయణ మూర్తి ఎంతోమంది దాతల దగ్గర విరాళాలు సేకరించి అల్లూరి పార్క్ వద్ద దేవతమూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేసారు.సెప్టెంబర్ నెల 8 వ తేదీన వరద భీభాత్సానికి అల్లూరి పార్క్ మొత్తం పాక్షికంగా దెబ్బతింది.పెద్ద పెద్ద బండరాళ్లు పార్క్ వద్దకు దొర్లుకుంటూ వచ్చాయి.

ప్రభుత్వం అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని చొరవ తీసుకొని పార్క్ ని బాగుచేయాలనీ ప్రాంతీయులు కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కోట్ల సాయిబాబా అనే వ్యక్తి యూత్ కాంగ్రెస్ లో ఉన్నాడనే విషయం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎవరికీ తెలియదు

## - విదేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో రాజీనామాలు చేయడం విడ్డూరం



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 17 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గానికి చెందినటువంటి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట్ల సాయిబాబా అనే వ్యక్తి పార్టీ కి రాజీనామా చేసిండు అంటూ సోషల్ మీడియాలలో , ఇవాళ బిఆర్ఎస్ వార్తా పత్రికలలో రాయడం నిజంగా విడ్డూరంగా ఉందని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతూ అనిల్ గౌడ్ తెలిపారు. యువజన కాంగ్రెస్ లో మూడేళ్ల క్రితం కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఏనాడు ,ఏ ఒక్క రోజు పార్టీ యొక్క ఏ కార్యక్రమంలో పాల్గొనని కోట్ల సాయిబాబా పార్టీలో ఉన్నాడనే విషయం కల్వకుర్తి నియోజకవర్గం లోని పార్టీ నాయకులకు ఎవరికి తెలియదు. ఆస్ట్రేలియాలో ఉండే కోట్ల సాయిబాబా సోషల్ మీడియాలలో పార్టీ కి రాజీనామా చేస్తున్నానని పెట్టడం దానిని కొన్ని వార్తా పత్రికలు రాయడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని అనిల్ గౌడ్ తెలిపారు. యువజన కాంగ్రెస్ లో నియోజకవర్గంలో ఎంతోమంది కార్యకర్తలు ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని ముందుకు నడిపించారని అలాంటి చురుకైన ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త విలువ పార్టీకి తెలుసని అలాంటి వారిని పార్టీ ఎప్పుడూ వదులుకోదని , ఇలాంటి వారిని పట్టించుకోదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన 9 నెలల్లో ప్రజా పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతుందని , కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండి తీసుకెళ్తామని అనిల్ గౌడ్ తెలిపారు.

# ప్రజా ప్రభుత్వం లో ఉపాధ్యాయుడి ఎన్నికైన వేల్జాల్ తుపాకుల మారుతి నీ సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 17 ( నిజం చెపుతాం ): తలకొండపల్లి మండలం పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వేసిన డి .ఎస్ .సి లో వేల్జాల్ గ్రామానికి చెందిన తుపాకుల మారుతి ఎస్ .జి .టీ ఉపాద్యాయునీగా సెలెక్ట్ ఐ గట్టిఇప్పలపల్లి పాఠశాలలో జాయిన్ అయిన సందర్భంగా వెల్జల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అబ్బాస్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్,నాయకులు వి. రాజు, పులిజాల విష్ణు, ఎం.డి. ఇస్మయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవన విధానం భావి తరాలకు ఆదర్శనీయం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మహర్షి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడిక మొదలు పెడితే మహర్షులవుతారని వాల్మీకీ జీవితం ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వాల్మీకీ కులస్తులు,ప్రజా సంఘాల నాయకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశాలు

## - జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)గురువారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద రూ.2.6 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడానికి గల ఇబ్బందుల పై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా పనులు పూర్తి అయినప్పటికీ కేవలం రోడ్డు మార్గం సరిగ్గా లేనందున పెండింగ్ లో ఉంచినట్లు కాంట్రాక్టర్ తెలిపారు. స్పందించిన కలక్టర్ జిల్లాకు నేరుగా రావాల్సిన విలువైన వైద్య మందులు స్టోర్ లేకపోవడం వల్ల మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి అక్కడి నుండి వనపర్తి జిల్లాకు రావడానికి తీవ్ర ఆలస్యం అవుతుందనీ తెలిపారు. రోడ్డుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని, రోడ్డు పూర్తి చేసి పదిరోజుల్లో భవనం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్టీ.ఒ కార్యాలయం వద్ద ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని సందర్శించారు. స్టోర్ లో ఉన్న మందుల నిల్వలు, వాటి గడువు తేదీలను పరిశీలించారు. పాత ఎస్టీ. ఒ కార్యాలయాన్ని పరిశీలించిన కలక్టర్ పాతబడిన ఎస్టీఒ భవనాన్ని తొలగించి క్షయ వ్యాధి చికిత్స కేంద్రం భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డి. ఈ. నీ ఆదేశించారు. బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సదనంలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. బాల సదానంలో ఎంతమంది ఆశ్రయం పొందుతున్నారు,వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రహరీ గోడ, దోమలు లోపల రాకుండా మేష్ చేయించాల్సి ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ ప్రతిపాదనలు రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లతో చర్చించి చేయిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, కలక్టర్ వెంట ఉన్నారు.

# సమాజ విలువలు,సంస్కృతి, ధైర్యాన్ని ఇచ్చేందుకు గ్రంధాలయాలు పట్టుకోమ్మలు

## - మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం.సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంథాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదలగురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను,బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై,ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఆదేశాలు జారీ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా బాలల సంరక్షణ శాఖ,జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎం, సి, పి, సి)" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. అక్టోబర్ చివరి వారంలో "చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్" సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పని లో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దత్తత మాసం గా నవంబర్,నవంబర్ మాసాన్ని అడాప్షన్ నెలగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకోవడానికి,ఇష్టపడుతున్నట్లయితే జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేందర్ 9966493474 ను సంప్రదించాలని తెలిపారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా కూడా పిల్లల్ని దత్తత తీసుకోవచని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ, డీసీపీవో రాంబాబు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి(డీసీపీయూ) సురేందర్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి కేంద్రం సీఏ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల వదిలిన అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు,స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని,వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,రాష్ట్ర గ్రంధాలయాల అధ్యక్షుడు రియాజ్,మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంధాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు భావనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు వేగం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)గురువారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. మదనాపూర్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరు ను ఆదేశించారు. అదేవిధంగా కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. వనపర్తి బైపాస్ రోడ్డు గురించి సమీక్షిస్తూ మొత్తం 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు భూసేకరణ పై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ స్థలం, అటవీ శాఖ భూమి పోను మిగిలిన 19 ఎకరాల స్థలం భూసేకరణ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘనపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, పాన్గల్ రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. ఘనపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డు పై ఉన్న దర్గా, దేవాలయం తొలగించి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. బిజినేపల్లి రోడ్డు విస్తరణ లో భాగంగా మిగిలిపోయిన కొంత రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పాన్గల్, రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, డి. ఈ సీతారామ స్వామి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

## - గంధం వంశీకృష్ణ



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెబుతాం)కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గోపాల్పేట్ మండల నాయకులు కొందరు మేము కాంగ్రెస్ పార్టీ లో చేరినందుకు మాపై అసత్య ప్రచారం చేయడాన్ని ఖ%శీ%డిస్తున్నాము. మేము గతంలో వున్న పార్టీ లో క్రియాశీలకంగా పనిచేశాం. మా స్వార్థాల కోసం పనిచేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చూసి మేము కాంగ్రెస్ పార్టీలో 35 మంది యువకులం ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మేము పార్టీ మారింది మా స్వలాభం కోసం కాదు గ్రామ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని విశ్వసించి మేము కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలని యువకులం నిర్ణయించుకొని పార్టీ మారడం జరిగింది. పార్టీ మారిన వారిలో బిఆర్ఎస్ లో పనిచేసిన కార్యకర్తలమే. ఒకరిద్దరం కాదు. అసత్య ప్రచారం కాదు గత అసెంబ్లీ,మరియు ఎంపీ ఎన్నికల్లో ప్రచారం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలము కాబట్టి బిఆర్ఎస్ కు రాజీనామా చేయడంజరిగింది.

# ఎమ్మెల్యే మెగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గంధం రాములు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం) వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డిని కలిసిన తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం బృందం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా వనపర్తి లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా ఉచిత జాబు మేళాలు పెట్టే విధంగా ప్రైవేటు ఉద్యోగుల సంఘం తోడ్పడుతుందని దీనికి సంబంధించి వనపర్తిలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు నాగరాజ్, జనరల్ సెక్రెటరీ రవి, కోశాధికారి అనిల్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని ద్రాక్షాయని




చెన్నారావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 17(నిజం చెపుతాము ) వరంగల్,రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి చిలపాక ద్రాక్షయని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. నిన్న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారని, రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 19,20 తేదీలలో వరంగల్ జిల్లా రెడ్డి పాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలోనే జరుగుతాయని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్ర సాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలని, ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని, విద్యార్థిని ద్రాక్షాయనిని హెచ్ ఎం జయ మరియు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరఅభినందించారు.

## : వైవాహిక జీవితంలో...తలెత్తిన గొడవల వల్ల హత్యాయత్నం

రామగుండం అక్టోబర్ 17 (నిజం చెపుతాం) గోదావరిఖని పట్టణంలో తేది.16-10-2024న 16:00 గంటలకు ఫిర్యాదుదారు జోగు రాధమ్మ, వైఫ్ ఆఫ్ పోశం,45 సంవత్సరాలు, ఎస్సీ-మాదిగ ఆర్/వో జ్యోతినగర్, గోదావరిఖని పీఎస్కి వచ్చారు.మరియు తన చిన్న కుమారుడు రాజ్కుమార్ అదే ప్రాంతంలో అంజలికుమారితో ప్రేమ వివాహం చేసుకున్నట్లు, తెలుగులో రాసి ఫిర్యాదు చేసింది. వారి వైవాహిక జీవితంలో తలెత్తిన గొడవల కారణంగా,పరస్పర అవగాహనతో ఆమె కొడుకు మరియు కోడలు విడివిడిగా నివసిస్తున్నారు.ఆ ద్వేషాన్ని మనసులో పెట్టుకుని,నిందితుడు చిలుముల సాయికుమార్, సన్నాఫ్ శేఖర్,ఎస్సీ-మాదిగ ఆర్/ఓ జ్యోతినగర్, గోదావరిఖని,ఆమె కోడలు అంజలికుమారి తన కొడుకు రాజ్కుమార్ను చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. అని,16-10-2024 న మధ్యాహ్నం 12-00 గంటల సమయంలో, ఫిర్యాదుదారుడు, మరియు ఆమె భర్త జోగు పోశం, సన్నాఫ్, జక్కయ్య, 55 సంవత్సరాలు, ఎస్సీ-మాదిగ ఇంట్లో ఉండగా,నిందితుడు సాయికుమార్ కత్తితో సాయుధంగా ఆమె ఇంట్లోకి చొరబడ్డాడు. అతనిని,కానీ అతను మంచం మీద నిద్రిస్తున్న ఆమె భర్త జోగు పోశంపై కత్తితో పొడిచాడు,ఫలితంగా అతని ముఖం మరియు రెండు చేతులపై తీవ్ర రక్తస్రావం జరిగింది, ఆమె రంగులు వేయడంతో, నిందితుడు తప్పించుకున్నాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందనీ,ఎల్ భూమేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. గోదావరిఖని వన్ టౌన్, పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## ఐబీ కాలనీలో..వ్యక్తి అనుమానాస్పద మృతి

రామగుండం అక్టోబర్ 17 (నిజం చెపుతా%శీ%) గోదావరిఖని ఐబీ కాలనీలో..తేది 17.09.2024 రోజున చనిపోయిన బానోతు హలీ సింగ్, సన్నాఫ్,గోపాల్,60 సంవత్సరాలు,ఎస్టి -లంబాడి,ఐబి కాలనీ, గోదావరిఖని అను అతడు అనుమానాస్పదంగా చనిపోయాడని,మృతుడి కొడుకైన బానోదు వెంకటేష్, సన్నాఫ్,హాలీ సింగ్,27 సంవత్సరాలు,ప్రైవేట్ ఉద్యోగి,ఆర్/ఓ కారేపల్లి విలేజ్ అఫ్ ఖమ్మం జిల్లా ఫిర్యాదు మేరకు తేది.17.09.2024 రోజున కేసు నమోదు అయినది.దర్యాప్తులో భాగంగా అది సహజ మరణం కాదని హత్య అని తెలినది.సెక్షన్లో ఆల్టరేషన్ చేసి ఏ.1 మరియు ఏ.2 ల ను రిమాండ్కు తరలించినట్టు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. నిందితురాలు ఏ-1) బానోత్ దాసిలి వైఫ్ ఆఫ్, హరి సింగ్, 51ఇయర్స్, ఎస్టి-లంబాడి ఆర్/ఓ.టీ 2-612, ఐబి కాలనీ,గోదావరిఖని నిందుతుడు ఏ-2) రొంటాల నరేష్, సన్నాఫ్,నర్సయ్య,36 ఇయర్స్,ఎస్సీ- మాదిగ,ఓ సి సి:సింగరేణి ఎంప్లాయ్ ఆర్/ఓ క్వార్టర్స్ నెంబర్,టీ 2-526,తిలక్ నగర్, గోదావరిఖని,అనే వారిని బుధవారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ఏ. ఇంద్రసేనారెడ్డి సిఐ గోదావరిఖని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తెలిపారు.

## ఘనంగా ఎం సి పి ఐ (యు ) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాలు




నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 17(నిజం న్యూస్ ) నర్సంపేటలో ఓంకార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు.అసెంబ్లీ టైగర్ ,ఎం సి పి ఐ (యు ) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా మచ్చాపురం స్థూపం వద్ద జరిగే వర్ధంతి సందర్భంగా నర్సంపేట నుండి ఎంసీపీఐ ( యు ) శ్రేణులు కదిలి వెళ్లారు . తొలుత నర్సంపేట అంగడి సెంటర్లోని ఓంకార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం ఎంసిపిఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ వంగాల రాగసుధ మాట్లాడుతూ నైజాం రజాకర్లు ,భూస్వామ్య శక్తులు ఆగడాలపై కామ్రేడ్ ఓంకార్ గారు మడమ తిప్పని పోరాటం చేశారని ,భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు . శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గ దిశగా , తరతరాలుగా అసమానతలతో అణిగి మనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ , ఆర్థిక , సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారం కాంక్షిస్తూ , జరిగేటువంటి ఓంకార్ గారి 16వ వర్ధంతి సభలను విజయవంతం చేస్తూ , ఆయన ఆశయ సాధనకు పునరంకిత అవుతామన్నారు . ఈ కార్యక్రమంలో ఎంసిపి ఐ (యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ , డివిజన్ నాయకులు కర్నె సాంబయ్య , ఆకుల రాజేందర్ ,విమల బెల్లంపల్లి భారతి , జయ పద్మ , సాంబ లక్ష్మి , సమ్మక్క , గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు .

# వివిధ మండలాలలో ఎమ్మెల్యే మురళి నాయక్‌కు నిరసన సెగ

- నేను ఐదు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నాను. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి.
- రెండు పడవలపై కాళ్లు పెడుతున్నాడు యాదవ రెడ్డి అని ఎమ్మెల్యే కార్యకర్తలతో అనడాన్ని తీవ్రంగా విమర్శించిన యాదవ రెడ్డి.
- మండలంలోని ముగ్గురు నాయకులు చెప్పింది వేదంగా ఉంటున్న ఎమ్మెల్యే.
- ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనే కానీ చెక్కుల పంపిణీ విషయంలోనే కానీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నన్ను పిలిచాడా ఎమ్మెల్యే.
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించింది ఏఐసిసి అగ్రనాయకత్వమే తప్ప ఇక్కడి వారు ఎవరు కాదు.
- మేము తలుచుకుంటే ఎమ్మెల్యే నెల్లికుదురు మండలంలో ఒక్క గ్రామంలో కూడా తిరగలేడు. యాదవ రెడ్డి.
- ఇందిరమ్మ కమిటీలలో ఇష్ట రాజ్యం.
- పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను, నాయకులను మర్చిపోయిన మురళి నాయక్.
- ఎమ్మెల్యే మురళి నాయక్ కు కొత్త పాత కాంగ్రెస్ కార్యకర్తలతో తలనొప్పిగా మారింది.
- వివిధ మండలాలలోని గ్రామా లలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇదే పరిస్థితి నెలకొంది.
- అప్పుడే కాంగ్రెస్లోని కొందరు దళారులు మీకు ఇల్లు ఇప్పిస్తాం అని బేరా సారాలు కూడా కుదుర్చుకుంటున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకుల విమర్శ.
- గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే పార్టీలోని కొందరి ముఖ్య నాయకుల ద్వారా మంజూరైన ఇంటికి లక్ష రూపాయల చొప్పున వసూలు చేయడం వలన బదనాం అయినా సందర్భాలు కోకొనలు.
- అదే పరిస్థితి ఇందిరమ్మ ఇళ్లలో కూడా కొనసాగితే ఎమ్మెల్యే మురళి నాయక్ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలలోని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల విషయంలో ఎమ్మెల్యే మురళి నాయక్ కు కార్యకర్తల నుండి నిరసన సెగ తగులుతుంది. ముఖ్యంగా నెల్లికుదురు మండలంలోని సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్లా యాదవ రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయకులు తీవ్రంగా విమర్శించాడు. పార్టీలో పార్టీ కోసం ఎమ్మెల్యే కోసం ఎంతో కష్టపడ్డానని డబ్బులను సైతం ఖర్చు చేశానని కానీ ఈరోజు నా గురించి మండల కార్యకర్తలతో యాదవ రెడ్డి రెండు పడవలపై కాళ్లు పెట్టి ప్రయాణం చేస్తున్నాడని అనటం వింతగా ఉందని, తాను, తన తండ్రి, తన తాత, ముత్తాతలు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని ఈ విషయం ఎమ్మెల్యే తెలుసుకోవాలని అన్నారు. మండలంలో ముగ్గురు వ్యక్తులు చెప్పిన ప్రకారం ఎమ్మెల్యే మురళి నాయక్ వింటున్నాడని మండలంలోని కాంగ్రెస్ పార్టీని వాళ్లు సర్వనాశనం చేస్తున్నారని ఎమ్మెల్యే మురళి నాయక్ వారికే సపోర్ట్ చేస్తూ వారిని కుర్చీల మీద కూర్చో పెట్టి, మేము నిలుచుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తన బాధను వ్యక్తపరిచాడు. తాను తలుచుకుంటే ఎమ్మెల్యే నెల్లికుదురు మండలంలోని ఏ గ్రామంలో కూడా తిరగలేడని భవిష్యత్తులో నెల్లికుదురు మండలానికి కూడా రాలేడని ఎవరు కాంగ్రెస్ పార్టీ, ఎవరు కాదు అని ఇప్పటికైనా ఎమ్మెల్యే తెలుసుకోవాలని యాదవ రెడ్డి అన్నారు. తనకు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎవడో ఇచ్చింది కాదని స్వయానా ఏఐసీసీ నుంచి అనుమతులు వచ్చాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే మురళి నాయక్ భవిష్యత్తులో ఎవరు ఎలాంటి వారు తెలుసుకుంటారని ఇప్పటికైనా కళు తెరిచి వాస్తవాలు గ్రహించాలని యాదవ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాలకు పైగా పనిచేసిన వారికి ఇందిరమ్మ కమిటీలో స్థానం కల్పించకుండా కొత్తవారికి ఊరు పేరు తెలియని వారికి కమిటీలో స్థానం కల్పిస్తున్నారని గ్రామాలలోని సీనియర్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రతి గ్రామానికి వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలను సమావేశపరిచి వారి అభిప్రాయం మేరకు కమిటీలు వేస్తే బాగుంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం. నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ మండలం ,గూడూరు మండలం లోని గ్రామాలలో ఎక్కువ శాతం సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు కమిటీలు అవకాశం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. మరికొందరు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు కమిటీలో స్థానం కల్పించకుండా ఎవరో కొందరు చెప్పిన విధంగా కమిటీలలో ముక్కు, మొహం తెలవని వారి పేర్లు కూడా వస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ మండలాలలోని అన్ని గ్రామాలకు కమిటీలు వేస్తున్నారు. ఇందులో ఏ గ్రామానికి ఎన్ని ఇల్లు కేటాయించారో తెలియని పరిస్థితి కూడా ఉందని కొందరు సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. మరి కొందరు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కట్టిస్తే బాగుంటుంది అని అంటూ పార్టీలోని కొందరు దళారీలు అప్పుడే డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని బహిరంగంగానేవిమర్శిస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఆ పార్టీలోని కొందరు దళారీలు, మరి కొందరు నాయకులు, వార్డు కౌన్సిలర్లతో సహా ప్రతి ఇంటికి లక్ష రూపాయల చొప్పున వసూలు చేశారని అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంబంధించిన ఎమ్మెల్యే లను పిలిచి మంద లిచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. మరి ఈ ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ దళారులు అప్పుడే మీకు ఇల్లు లేదు కదా ఇల్లు ఇప్పిస్తాను ఎమ్మెల్యేతో చెప్పి అని అంటూ భేరసారాలు చేస్తున్నట్లు కొందరు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి కనక ఉత్పన్నమైతే నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎమ్మెల్యే మురళి నాయక్ విమర్శలు ఎదుర్కొనక తప్పదని రాజకీయ పరిశీలకుల అంచనా.

# కంటాయపాలెం ఎఫ్.ఏ రమేష్ సతీమణి రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.
- ఉద్యోగం ఇప్పించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి.

తొర్రూరు అక్టోబర్ 17(నిజం న్యూస్) ఇటీవల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మృతి చెందిన కంటాయపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్.ఏ) వీరబోయిన రమేష్ సతీమణి వీరబోయిన రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ కోరారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రమేష్ సతీమణి రచనతో కలిసి పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్వినీ రెడ్డికి ఇటీవల మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ సతీమణి రచన కు ఉద్యోగం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ ఎఫ్ ఏ వీరబోయిన రమేష్ మృతి చెందిన మరుసటి రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లు మృతుడు రమేష్ కంటాయపాలెంలోని స్వగృహానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని సతీమణికి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉండి రచనకు భర్త పోస్టు (కంటాయపాలెం ఫీల్డ్ అసిస్టెంట్) ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని మరోసారి వారిని కోరారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కంటాయపాలెం రోడ్డును డంపింగ్ యార్డ్ గా మార్చి పట్టణంలోని చెత్తనంతా రోడ్డు వెంట పోయడంతో పాత పరుపు బండికి తట్టుకొని క్రింద పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని హాస్పటల్ కు తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని... జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు అందజేశామని అలాగే స్థానిక తొర్రూరు మండల ఎంపీడీవో క కూడా వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారులు మాట్లాడుతానని చెప్పి నేటి వరకు మాట్లాడకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. రమేష్ కు ఇద్దరు ఆడపిల్లలు మహన్విత 4 సంవత్సరాలు ఆరాధ్య 22 నెలల వయసు గల వారున్నారని.. అనేక సమస్యలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేసి ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ మెంబర్ బొల్లం అశోక్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, నరెడ్ల జితేందర్ రెడ్డి, తిమ్మిడి రవి, జమ్ముల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు విరబోయిన కుమారస్వామి, సోమన్న, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కిసాన్ పరివార్ సంస్థ 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం

- సిరోలు మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కొరకు సహాయం.
- ఫ్యాన్స్ లైట్స్ వాటర్ ప్లాంట్ బాత్రూం పునరుద్ధరణ పెయింటింగ్ కొరకు.
- దేశ భవిష్యత్తు తరగతి గదిలోని నిర్మితమవుతుంది.
- దేశాన్ని నిర్మించే విద్యార్థులకు తరగతి గదిలో సకల సౌకర్యాలు ఉండాలి.
- సిల్క్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ను కూడా తయారు చేయండి.
- సిల్క్ డెవలప్మెంట్ ట్రైనర్ ను అవసరమైతే హైదరాబాద్ నుంచి పంపిస్తాను.
- విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటాను.
- ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం న్యూస్)సీరోల్ మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకుఫ్యాన్స్ ,లైట్స్,వాటర్ ప్లాంట్, బాత్రూమ్ పునరుద్ధరణకోసం,పెయింటింగ్ కొరకు సహాయం అందించినకిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన మీటింగ్ లో ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ వివేక్, మాట్లాడుతూ.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, కానీ దేశాన్నినిర్మించేవిద్యార్థులకు,తరగతి గదిలో సకల సౌకర్యాలు ఉండాలని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తన ట్రస్ట్ నుండి 3 లక్షల రూపాయలు విడతలవారీగా అందిస్తామని అని అన్నారు.దాంతోపాటు విద్యార్థులకు ఉపయోగపడే స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్ట్యూట్ కూడా తయారు చేయండి అని ఉపాధ్యాయులకుపిలుపిచ్చారు.స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ అవసరమైతే నేనుహైదరాబాద్ నుంచి పంపిస్తాను అని అన్నారు.విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని డాక్టర్ వివేక్ తెలిపారు.పాఠశాల గురించి కోసం కిసాన్ పరివార్ సంస్థ భాగ్యస్వాములైనందుకు సీరోల్ మండల విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాల్ నాయక్ టీమ్ సభ్యులు, సిరోల్ మండల ఇంఛార్జి, బానోత్ విష్ణు నాయక్, కురవిమండల ఇంఛార్జి భీమా నాయక్ శివవర్మ నాయక్, మరిపెడ మండల ఇంఛార్జి ఎడలి వెంకన్న వెంకటేశ్వర్లు, డోర్నకల్ మండల ఇంఛార్జి రామ్మూర్తి నాయక్, నరసింహుల పేట గణేష్ హరిబాబు, రంగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 17: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతు ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భరతభూమి. ఈ తరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగలరు అని చెప్పారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు, అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం



రామగుండం అక్టోబర్ 17 (నిజం చెపుతా%శీ%) గోదావరిఖని: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా ఈరోజు ఆర్ జి1 జిఎం ఆఫీస్ లో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేర్కొన్నారు.ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ ఆర్ జీ- 1 జీఎం ఆఫీస్ పై జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ...ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు.గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్,సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు,20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం,ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,శ్రీనివాస్,ఏ ఐ టి యు సి పిట్ సెక్రెటరీ రాజు,ఆఫీసర్స్ అసోసియేషన్ కిరణ్ బాబు,సంబంధిత అధికారులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు వివిధ ఇవ్వగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకుల మంచి నీటి సమస్యను తీర్చడానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం

**- సిరోలు మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కొరకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం. కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం న్యూస్)గత రెండేళ్లుగా విద్యార్థులు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడడంతో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ పరివార సంస్థకు లేఖ రాయడంతో వేను వెంటనే స్పందించిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్, తక్షణ సహాయం కింద రెండు లక్షల రూపాయల చెక్ అందిస్తామని హామీ ఇచ్చారు. 600 మంది విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూపి భవిష్యత్ తరాల పిల్లలకు అండగా నిలిచిన జనహృదయనేత డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డాక్టర్ వివేకకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు భాను దేవేందర్ తేజ ప్రసాద్ డి ఎస్ రామ్మూర్తి హరి రమేష్ బాలాజీ సిరోలు మండల కిసాన్ పరివార్ విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా సిరోలు మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్. దీనితోపాటు పెద్దమ్మ తల్లి ఆలయంలో త్రాగునీటి బోరు కూడా వేయిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వివేక్ ఈ కార్యక్రమంలో శిరోలు మండల ఇన్చార్జి విష్ణు నాయక్, మరిపెడ మండల ఇన్చార్జి ఎడలి వెంకన్న, వెంకటేశ్వర్లు, కొరవి మండల ఇన్చార్జి శివ వర్మ, నరసింహరావుపేట ఇంచార్జ్ గణేష్, సీనియర్ జర్నలిస్టు డివైగిరి, రంగన్న, గౌడ్ హరిబాబు, వెంకటరమణ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో లో మర్చిపోయిన వస్తువును తిరిగి అప్పజెప్పిన రాకేష్



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 17(నిజం చెపుతాము ) పాపయ్య పేట గ్రామానికి చెందిన నూనె రాకేష్, ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు, అందులో భాగంగా ఈరోజు ప్యాసింజర్,మరాఠీ కట్టమ్మా,ఆటోలో ప్రయాణించి,తన హ్యాండ్ బ్యాగ్ ను, ఆటోలో మర్చిపోయారు, అందులో 6000 రూపాయలు మరియు విలువైన కొన్ని డాక్యుమెంట్లు, కలవు ఆటోలో కట్టమ్మా మర్చిపొగ గమనించిన రాకేష్, వారి ఇంటికి వచ్చి వాటిని అప్పజెప్పారు తోటి ఆటో వారు ముత్యాల సారంగం, స్వామి, రాకేష్ ని, అభినందించారు తను చేసిన గొప్ప పనికి గ్రామస్తులు అభినందించారు

# వర్ధంతి రోజు కూడా ప్రారంభానికి నోచుకుని కొమరం భీం విగ్రహం






**- రోడ్డు వెడల్పులో భాగంగా కొమురం భీం విగ్రహంతో పాటు స్వామి వివేకానంద విగ్రహం కూడా తొలగించడం జరిగింది.**
**- కొమురం భీం విగ్రహాన్ని స్థాపించిన ఈనాటికి ప్రారంభోత్సవానికి నోచు కోలేదు.**
**- ఇది మానుకోట పట్టణ మున్సిపాలిటీ పరిస్థితి.**
**- ఎండి ఫరీద్, 27వ వార్డ్ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం న్యూస్)కొన్ని సంవత్సరాల క్రితం మానుకోట రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగించిన కొమరం భీం విగ్రహం తిరిగి రెండు నెలల క్రితమే ఏర్పాటు చేయడం( శిలాఫలకంతో) జరిగింది. కానీ ఇప్పటివరకు ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. గురువారం గిరి పుత్రుడు( ఆదివాసి) పోరాట యోధుడు, అమరుడు అయినా కొమరం భీం వర్ధంతి. అయినప్పటికీ స్థాపించిన విగ్రహం ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. ఇది కేవలం కొమరం భీం విగ్రహానికే కాదు. పోరాట స్ఫూర్తికి జరిగిన అవమానం.గిరిజన జిల్లా, గిరిజన నియోజకవర్గం అయిన మహబూబాబాద్ లో ఒక గిరిజన నాయకుడిని గౌరవించుకోలేని స్థితిలో స్థానిక యంత్రాంగం ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నది కంటికి కనిపించే వాస్తవం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో స్ఫూర్తిని రగిలించిన ఆదివాసీ నాయకున్ని గౌరవించుకోలేని స్థితిలో, స్మరించుకోలేని స్థితిలో, స్థానిక అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ఉండటం అన్నది మానుకోట పట్టణం జిల్లా ప్రజలు అంగీకరించలేని విషయంగాచర్చించుకుంటున్నారు.కొమరం భీం విగ్రహంతో పాటు స్వామి వివేకానంద విగ్రహం కూడా ఆనాడు రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించడంజరిగిందఇప్పటికైనా బాధ్యతాయుతంగా కలెక్టర్ గ, స్థానిక ఎమ్మెల్యే స్పందించి, కొమరంభీంవిగ్రహాన్నిప్రారంభించవలసిందిగా, ఆదివాసి నాయకుని చరిత్రను గౌరవించవలసిందిగా అభిలాషిస్తున్నాము.

# మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

**-మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్**




తొర్రూరు అక్టోబర్ 17 (నిజం న్యూస్)గ్రామాలలో చేతిపంపులను మరమ్మతులు చేసి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ శాఖ ఎస్ఈ ఎ.సురేందర్ అన్నారు. గురువారం తొర్రూరు,పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సక్రమంగా అందించేందుకు గ్రామానికి మంచినీటి సహాయకులను నియమించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే తొర్రూరులో మంచినీటి సహాయకునికి 4 రోజులపాటు చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై శిక్షణ అందించి వాటి మరమ్మత్తులపై అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేపిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తయిన తర్వాత ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈఈ లు పి.వెంకటేశ్వర రెడ్డి, యాకుబ్ పాషా,నిశాంక్,మంచి నీటి సహాయకుల జిల్లా శిక్షకుడు ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసమాన కాలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలి

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య.**




తొర్రూరు అక్టోబర్ 17(నిజం న్యూస్) అసమాన కాలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ తొర్రూరు మండల సభ్యుల ఆధ్వర్యంలో అసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని... ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షయం ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు సర్వి నాగరాజు, వేర్పుల మహేందర్, సభ్యులు చీకటి వీరన్న, మహంకాళి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలిమండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 17(నిజం చెపుతాము ) ఈరోజు మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను ఝల్లి హైస్కూల్ యందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని హైస్కూల్ పాఠశాలల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు జరిగే కళా ఉత్సవ పోటీలలో వోకల్ మ్యూజిక్,డాన్స్,విజువల్ ఆర్ట్స్,ఇన్స్ట్రుమెంతల్ మ్యూజిక్, ట్రెడిషానల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ పాపమ్మ మాట్లాడుతూ ఈ పోటీల్లో విద్యార్థులను తప్పకుండా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ పోటీల వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి తో పాటు విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుంది. అలాగే విద్యార్థులలో బిడియం కూడా పోతుంది. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి కళా ఉత్సవ పోటీలలో తప్పకుండా పాల్గొనే విధంగా చేయాలని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో సాంస్కృతిక, క్రీడా, యోగ,వైజ్ఞానిక రంగాలలో ముందుండాలి అని పాపమ్మ తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రేపు 18.10.2024 రోజున వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఝల్లి హైస్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ పుల్లూరి జగన్మోహన్, పాపయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెళ్ళి ప్రభాకర రావు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తేజవత్ జయ,పోలేపల్లి రవి,అనుపమ,ఎర్ర రవీందర్,శశిధర్, సంతోష్ కుమార్,భిక్షపతి,తేజస్విని, పల్లవి,స్వప్న, రోజా,మాధవి,సరిత,శైలజ, శ్రీనివాస్ మరియు ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న,అశోక్ మరియు సీఆర్పీ లు సంపత్,స్వామి,బాలు,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వం పై పోరాడిన కలం యోధుడు షోయబుల్లా ఖాన్



గార్ల, అక్టోబర్ 17, నిజం న్యూస్:- పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన అక్షర వీరుడు షోయబుల్లా ఖాన్ అని టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా నాయకులు, షేక్ బుడాన్,వజ్రం (ప్రముఖ కవి రచయిత) నాగేశ్వరరావు ప్రశాంత్,లు అన్నారు. నిజాం నవాబు కాలంలో అన్యాయాన్ని తన కలంతో రచనల ద్వారా ఎదురించిన అమరుడు షోయబుల్లాఖాన్ జయంతిని స్థానిక గార్ల అమరవీరుల స్తూపం వద్ద గురువారం ఐజేయూ మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు, పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడుగా తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడిని అన్నారు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు, తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్దత కలిగిన పాత్రికేయుడు అని, తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐ జె యూ మండల నాయకులు, వివిధ పార్టీల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల, మహిళల భద్రత కోసమే షీ టీమ్స్




రామగుండం అక్టోబర్ 17 (నిజం చెపుతాం) రామగుండం పారిశ్రామిక పట్టణంలోని,లిటిల్ సిటిజెన్ స్కూల్ విద్యార్థులకు,షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ మల్లన్న పాల్గొని, మాట్లాడుతూ... మహిళల భద్రత,రక్షణ ఆంటీ- డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ఆన్లైన్ మోసాలపై, ఏ ఎస్ ఐ మల్లన్న చాలా వివరంగా ...వివరించారు. మహిళలు,విద్యార్థులు భద్రత కోసం షీ టీం ఎల్లవేళలా.. నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. మహిళలకు,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న దయల్ 100 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, స్నేహలత,తదితరులు పాల్గొన్నారు.

# బైక్ నీ ఢీ కొట్టిన ఇసుక లారీ, ఒకరు మృతి మరొకరికి గాయాలు



మహాదేవపూర్ (భూపాలపల్లి) అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్) మహదేవపూర్ మండలం బెగులూరు గ్రామానికి చెందిన దోమల రమేష్ ప్రమాదవశాత్తు బైక్ ని లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రమేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తోటి విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన స్నేహితులు



పెద్దమందడి మండల రిపోర్టర్ ( నిజం చెబుతాం ) 2000-2001 బ్యాచ్ చెందిన %ఙ్గాఙా% పెద్దమందడి స్కూల్ లో చదువుకున్న తోటి విద్యార్థి కే.రమేష్ పాలెం గ్రామం, గుండె పోటుతో మరణించడం జరిగింది. తోటి విద్యార్థులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50,000 రూపాయలను అందించి ఆపదలో ఉన్న కుటుంబ సభ్యుల ను పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మల్లేష్. వెంకటస్వామి రమేష్ భగవంతు రఫి నరసింహ రాము చేద్రామొగిలి అంజి పరమేష్ నరసింహ హనుమంత్ సాయిబాబు నాగరాజు రాములు రామస్వామి మన్యంపాల్గొనడం జరిగింది రమేష్ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# వెలటూర్ లో ఘనంగా శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



పెద్దమందడి మండల రిపోర్టర్ ( నిజం చెబుతాం ) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెలటూర్ గ్రామంలో వాల్మీకుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వాల్మీకి మహర్షి (అది కవి )చిత్రపటానికి గజ మాల.పూలమాలలు వేసి పాల అభిషేకం తో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో" మాజీ వైస్ ఎంపీపీ శాఖ వేంకటయ్య, మల్లక్ సురేష్ కుమార్ వెలటూర్ %దీ=ా% పార్టీ గ్రామ అధ్యక్షులు పెద్ద భీమ్మన్న రాములు కావాలి నాగన్న, కావాలి మల్లక్. కృషయ్య,అంజనేయులు ( సంఘ%శీ% అధ్యక్షులు) .జింకలబాలరాజు (సంఘ%శీ%కార్యదర్శి), జింకల చిన్న కుమార్,బి. శ్రీను,శాఖ వెంకయ్య. శాఖ మన్నెం,మమ్ముల్లా. వెంకటేష్,జల్లి కురుమూర్తి,చిన్న కాశన్న, గుర్రాల ఎల్లప్ప.భాసరత్. మన్నెం కొండ ,పెద్ద కాశన్న.బోయ దాసప్ప. శాఖ పెద్ద కొండయ్య, బోయ శేఖర్ కావాలి ఈశ్వరయ్య,భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి అందరికి స్ఫూర్తి ప్రధాత

## - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17(నిజం చెబుతా)రామాయణం మహాకావ్యం రాచించడం ద్వారా సమాజానికి మానవ సంబంధాల విలువలను పరిచయం చేసిన మహర్షి వాల్మీకి స్ఫూర్తి ప్రాధాత అనీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని మొదటగా ఎమ్మెల్యే క్యాంపు,కార్యాలయంలో,వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన,వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.అనంతరం వివేకానంద చౌరస్తా లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనుషులు సత్ప్రవర్తన, సన్మార్గంలో అలవర్చుకోవడం మహర్షులవుతారనడానికి మహర్షి వాల్మీకి జీవితం తర్కాణం అన్నారు.ఆత్మగౌరవంకు విలువనివ్వని గత బీఆర్ఎస్ నియంతపాలన కు ప్రజలు చరమగీతం పాడారని గుర్తుచేసారు.బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు కేవలం టెంకాయలు,కొట్టుడు, ఫ్లెక్సీలు కట్టడానికే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు.వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఇచ్చిన,పది సంవత్సరాల కాలం లో విగ్రహంను ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారనీ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో 80 శాతం పూర్తి అయిన సాగునీటి ప్రాజెక్టులకు కన్నాలు పెట్టి,రైతులకు తానే నీరందించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు.2014 నుండి 2023 వరకు వనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి పనుల పై తాను రాజీవ్ గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమని తాము చేపట్టిన భూతద్దపు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ వీసిరారు

# వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సృష్టికర్త సతీష్ యాదవ్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో వివేకానంద విగ్రహం పక్కన,వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీద భూమి పూజ చేయడం,అందులో పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ,వనపర్తిలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పే సమయంలో వివాదాస్పదం అవుతూ వస్తుండడంతో వాల్మీకి సోదరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి స్థలం కావాలని చెప్పడంతో వివేకానంద చౌరస్తాలో వెంటనే స్థలం చూపి ఆయన జయంతి సందర్భంగా ఈరోజు భూమిపూజ చేయడం హర్షించదగ్గ విషయం,ఇందులో ముందుండి ఆ మహనీయుని విగ్రహం నెలకొల్పడానికి ముందుకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. అలాగే వనపర్తి లో మరికొందరు మహనీయుల విగ్రహాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి అనుచరులతో పాటు అన్ని వర్గాల నాయకులతో పాటు అఖిలపక్ష ఐక్యవేదిక పాల్గొన్నది.

# ఉన్నత విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యత పెంపొందించుకోవాలి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం) ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యత ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయస్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడా శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు,బ్రిడ్జిలకు మహర్దశ

## - నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లు కు 15 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

చందుర్తి అక్టోబర్ 17(నిజం న్యూస్):నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లకు 15 కోట్లు నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్కకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. చందుర్తి మండల పరిధిలో..... సనుగుల గ్రామంలో సనుగుల నుండి(గంగిరెడ్డుల కాలనీ) మాకుల ఎల్లమ్మ వరకు 1 కోటి రూపాయల నిధులు మంజూరు చేశారు. మూడపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి హైస్కూల్ వరకు స్లాబ్, కల్వర్టు నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు మంజూరు అయ్యాయి.నిధులు మంజూరు కి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



ANNEXURE
to G.O.Rt.No.649, PR & RD (Roads) Department, Dated::11.10.2024
Details of Works under CRR Grant

| Sl. No. | District | Assembly Constituency | Mandal | Name of the Road | Length (in Km) | Estimate Cost (Rs. Lakhs) |
|---|---|---|---|---|---|---|
| 1 | Rajanna Sircilla | Vemulawada | Rudrangi | Rundrangi to Ramakistapur | 0.00 | 62.00 |
| 2 | Rajanna Sircilla | Vemulawada | Vemulawada | C/O culvertin SC colony Rajanagar H/o Marupaka | 0.00 | 35.00 |
| 3 | Rajanna Sircilla | Vemulawada | Konaraopet | Regula Parasharamulu (H) to Chidraveni Bhumaiah land at Paalimaktha (V) | 2.00 | 165.00 |
| 4 | Rajanna Sircilla | Vemulawada | Konaraopet | R/F Kolanur to Ramannapet Village(Road & Bridge) | - | 190.00 |
| 5 | Rajanna Sircilla | Vemulawada | Konaraopet | BT Road from Suddala cross road to Mangallapalli Village | 1.30 | 130.00 |
| 6 | Rajanna Sircilla | Vemulawada | Konaraopet | CC Road from R&B Road to Ramalayam Temple at Malkapet in Konaraopet Mandal | 0.95 | 90.00 |
| 7 | Jagtial | Vemulawada | Medipally | Laying of CC Road in Village portion in KM 0/0 to 1/0 on R/F Porumalla to Ayodhya | 1.50 | 200.00 |
| 8 | Rajanna Sircilla | Vemulawada | Chandurthi | Sanugula to Makula Yellamma temple via Gangireddula wada of Sanugula | 1.00 | 100.00 |
| 9 | Jagtial | Vemulawada | Kathlapur | C/o Low Level causeway on Road from Dulur to Takkallapally near Mahalaxmi temple | 0.00 | 85.00 |
| 10 | Jagtial | Vemulawada | Kathlapur | R/F R&B Road to Model School Kathlapur | 0.70 | 130.00 |
| 11 | Rajanna Sircilla | Vemulawada | Chandurthi | C/o Slab Culvert on R&B road to High School at Moodapalli | 0.90 | 80.00 |
| 12 | Rajanna Sircilla | Vemulawada | Rudrangi | Rudrangi to Kochagutta Thanda (Ambedkar Statue to Indira chowk via Hanuman temple) | 1.80 | 150.00 |
| 13 | Jagtial | Vemulawada | Medipally | C/o CC road near Seetharamaswami Temple at Kondapur | 1.00 | 83.00 |
| | | | | Total | 11.15 | 1500.00 |

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT ( FAC)

//FORWARDED : BY ORDER//

SECTION OFFICER

# ఆదికవి వాల్మీకి మహర్షి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( నిజం చెపుతాం): పెద్దపల్లి పట్టణంలో ఈరోజు పురపాలక సంఘం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కౌన్సిలర్లు మరియు ఆఫీసు సిబ్బంది ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రామాయణం రచించి ఆదికవిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన వాల్మీకి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారు. కాబట్టి ఆయనకు ఆదికవి అని బిరుదు కూడా ఉందని వాల్మీకి రచించిన రామాయణాన్ని మతపరమైన ప్రాముఖ్యత మాత్రమే కాదని జీవితంలో నైతిక,ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగాను గుర్తింపు ఉంది అని అలాంటి గ్రంధాన్ని అందించిన మహా ఆదికవి వాల్మీకి మహర్షికి నివాళు లర్పించడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల శుభాష్,బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ,పాగాల సోనీ శ్రీకాంత్,తాడూరి పుష్పకళ శ్రీమాన్ టిపిఎస్ వినయ్,%జీూూ% నాగవేణి,జూనియర్ అసిస్టెంట్ రామకాంత్, అనిల్,సానిటరి ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్)డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు 10 కోట్ల సభ్యత్వం చేపట్టాలని ఒక సంకల్పంతో గత నెల సెప్టెంబర్ 2న చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం, నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పార్టీ సిద్ధాంతాలు కలిగినటువంటి వ్యక్తులతో మరియు భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి నచ్చిన వ్యక్తులతో సభ్యత్వం చేపివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ గారి అభివృద్ధి చూసి ఎంతోమంది యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది అలాగే మోడీ అభివృద్ధి చూసి మరింత యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుని మోదీ గారికి మరియు భారతీయ జనతా పార్టీకి కృషి చేయాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజు దాస్, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( నిజం న్యూస్)జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు.జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# పౌర్ణమి సందర్భంగా నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షణ



వెల్గటూర్ అక్టోబర్ 17(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారులోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం చేయటం జరిగింది. పౌర్ణమి సందర్బంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, మాజీ చైర్మన్ లు పుదారి రమేష్ ,గజేందర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పూదరి శ్రీనివాస్, పాదం సురేష్, హనుమంత్, నాని, ఆదిత్య ,కుమ్మరి సతీష్, నైనాలా మల్లారెడ్డి,పదం సాయి,సందీప్, కుమ్మరి రమేష్, అర్చకులు, క్తులు,తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



వెల్గటూర్ అక్టోబర్ 17(నిజం చెపుతాం ) ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని 106 మంది లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలెందర్ రెడ్డి ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మెరుగు మురళి గౌడ్, బొప్పు తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రవి, గోపతి నరేష్, వేల్పుల రవి, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వెలుగుట్ట మల్లికార్జున ఆలయంలో హుండీ చోరీకి ప్రయత్నించిన దుండగుడు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ( నిజం చెబుతాం)ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి వెలుగు గుట్టలో శ్రీ మల్లికార్జున బ్రమరాంబ దేవాలయంలో హుండీ చోరీ కి యత్నించిన దుండగుడు ఆలయ వాచ్మెన్ అప్రమత్తతతో పరుగులు తీసిన నిందితుడు.సీసీ కెమెరా లో రికార్డ్ అయినా దృశ్యాలు..ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆలయ కమిటీ...చైర్మన్ రఘు రొండ్ల శ్రీకాంత్ రెడ్డి మాదాడి రమేష్ రెడ్డి, ప్యాట మురళి, విజయ్ కుమార్ తెలిపారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు.

# శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల, అక్టోబర్17(నిజం చెపుతాం)ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ గారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యాలయంలో జిల్లా పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి, సూపరింటెండెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# జోగాపూర్ కి క్రికెట్ ప్రాంగణం కేటాయించమని కోరిన క్రీడాకారులు

చందుర్తి అక్టోబర్ 17(నిజం న్యూస్): గురువారం రోజున జోగపూర్ కి క్రికెట్ క్రిడాప్రంగాణం కేటాయించామని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగింది. క్రీడా ప్రాంగణం జోగాపూర్ కి లేకపోవడం వలన యువత చెడు వ్యసనాలకు అలవాటు అయి చెడు మార్గాల వెంబడి ప్రయాణిస్తున్నారు. కావున మా గ్రామానికి నాలుగు నుంచి ఐదు ఎకరాల స్థలం కేటాయించి మాకు క్రీడా ప్రాంగణం నిర్మించవలసిందిగా గ్రామ ప్రజల పక్షాన అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ఎంపీటీసీ మ్యకల గణేష్, ఉప సర్పంచ్ గంట మల్లేశం, అమరబంద శ్రవణ్, నాగం రాజమల్లయ్య, వార్డ్ మెంబర్ నాగం గణేష్, ముకుందం, మనోహర్, గాజుల మోహన్, గాజుల మహేష్, సంకోజి అక్షయ్, గదరాశి రాజు, గొంటి ప్రశాంత్, వికాస్ పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో బర్త్డే వేడుకలు

## - తమ్ముడు బర్త్డేను ఘనంగా నిర్వహించిన అన్నా:




తంగళ్లపల్లి, అక్టోబర్ 17, (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ యొక్క తమ్ముడు గుగ్గిళ్ళ శరత్ జన్మదిన వేడుకలను తంగళ్లపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, తమ్ముడి బర్త్డే సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అన్న భరత్ గౌడ్, ఎల్లకాలం ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని శరత్ గౌడ్ ను దీవించిన వృద్ధాశ్రమంలోని వృద్దులు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ అభిషేక్, సాయి రెడ్డి, బాబు, నిఖిల్, మహేష్, రోహిత్, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన జీవంజీ దీప్తికి ఘన సన్మానం

## - వేములవాడ అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయంలో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్



వేములవాడ, అక్టోబర్ 17,(నిజం చెపుతాం)జీవంజి దీప్తి తండ్రి యాదగిరి ధనలక్ష్మి గ్రామం కళ్లెడ వరంగల్ జిల్లా వాస్తవ్యులు జీవంజి దీప్తి రన్నింగ్ ఫైజ్ లో 400 మీటర్లు ప్యారిస్ లో జరిగింది బ్రాంజి మెడల్ వచ్చింది ఇంటర్నేషనల్ ఏడు అవార్డులు తీసుకున్నారు అవి మోరాకో ఆస్ట్రేలియా చైనా జపాన్ ఫ్యాన్స్ బ్యాకప్ ప్యారిస్ ఒలంపిక్స్ ఇంటర్నేషనల్ అవార్డులు గోల్డ్ పథకాలు ఏడు దేశాలలో జీవంజి దీప్తి సాధించింది స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవంజి దీప్తికి 30 లక్షలు గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగింది అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కోటి రూపాయల ఆర్థిక సహాయం మరియు వరంగల్ జిల్లాలో 500 గజాల భూమిని కూడా ఇవ్వడం జరిగింది జీవంజి దీప్తి వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా వికలాంగుడు ఓదెల నరేష్.

# రాజు సేవలు మరువలేనివి

## - అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( నిజం న్యూస్)జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి సరాఫ్ రాజు(విజయానంద్) సేవలు మరువలేనివని అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య అన్నారు. ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన రాజు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మెయిన్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి అయ్యప్ప దీక్ష సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సైతం రాజు ఎనలేని సేవలు చేశారని ఆయన కొనియాడారు. అంతేకాక అయ్యప్ప శబరిపీఠ సన్నిధాన నిర్మాణానికి ఎంతో ఆర్థిక సాయం అందించిన మహా గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. తన వద్దకు వచ్చిన వారికి తన వంతు సహాయం అందిస్తూ అందరి మనలను పొందుతూ ఈరోజు ఆయన లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. ఆయన చేసిన సహాయం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు సరాఫ్ నాగరాజు, సన్నిధాన సీనియర్ గురుస్వాములు అప్పి,జంగిటి వెంకటేశ్, బొంబాయి బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి అంజి,వినయ మిత్ర యాదవ్ లతోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటా,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం చెబుతాం)చదువు బాధ్యత మీది ఫీజు బాధ్యత నాది అని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చదువుల్లో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి వారి డాక్టర్ కలను నిజము చేస్తానని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడా లేనివిధంగా ప్రజలు ఎన్నుకోబడిన శాసనసభ్యులు పేద ప్రజల పిల్లల చదువుకు తాను అండగా నిలుస్తానని ఆర్థికంగా అన్ని రకాలుగా వారికి తోడ్పాటు అందిస్తానని ముందుకు వచ్చిన బండారి లక్ష్మారెడ్డి .గురువారం చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వి నందిని , వారుసు యాదమ్మ ఈదయ్య ల కుమార్తె ఇటీవలే జరిగిన నీట్ ఎంట్రెన్స్ లో రాష్ట్రస్థాయిలో ఎంబిబిఎస్ పరీక్షల్లో ర్యాంకు సాధించడంతో ఎంబిబిఎస్ సీటు పొందారు. వి నందిని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం నేరుగా నందిని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ ఎంబిబిఎస్ పూర్తయ్యేవరకు 5 సంవత్సరాలకు కావలసిన ఫీజు రూపాయలు ఇరవై తొమ్మిది వేల చొప్పున ప్రతి సంవత్సరం తానే అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ మొదటి సంవత్సరం ఇరవై తొమ్మిది వేల రూపాయల చెక్కును నందిని కి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద కుటుంబాల విద్యార్థులకు గవర్నమెంట్ కౌన్సిలింగ్లో ఎంబిబిఎస్ సీటు పొందిన ప్రతి ఒక్కరికి తాను ఆర్థికంగా అండగా నిలబడతానని వారికి కావలసిన ఐదు సంవత్సరాల ఫీజును తానే కడతానని అన్నారు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు , ఉద్యమ నాయకులు ,మహిళా నాయకురాలు, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నందిని కుటుంబ సభ్యులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్లో శానిటేషన్ కార్మికులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ( నిజం చెబుతాం )గురువారంహబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ ను శుభ్రంగా పచ్చగా ఉంచడానికి శానిటేషన్ సిబ్బందికి మూడు చక్రాల సైకిళ్ల పంపిణీచేసారు ఈసందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ మనల్ని మనం ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇదొక్కటే మార్గం కనుక రోడ్లపై లేదా ఏదైనా డంపింగ్ పాయింట్ దగ్గర చెత్త వేయవద్దని డివిజన్లోని పౌరులందరినీ నేను అభ్యర్థిస్తున్నాను అని తెలిపారు, మలేరియా డెంగ్యూ, కుక్క కాటు లేదా అనేక బహుళ సంబంధిత సమస్యలకు ఇది ప్రధాన కారణం మన డివిజన్, నగరం %డ% రాష్ట్రాన్ని ఇండోర్ లాగా శుభ్రంగా %డ% పచ్చగా ఉంచుకుందాం అన్నారు హైదరాబాదు నగరం దక్షిణ భారతదేశంలో ఒక ఉదాహరణగా ఉందాము అని అన్నారు .అలాగే బయట చెత్త వేసినందుకు చలాన్ జరిమానా విధిస్తారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండండి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### - స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 17,( నిజం చెబుతాం)హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన జంగ రవి కూతురు జంగ రీతు ప్రసన్న లక్ష్మి అరుంధతి మెడికల్ కాలేజీ దుండిగల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో పి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కు అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి ,కాలేరు నవీన్, డివిజన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్, బీవీ చారి , మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్ లో అభివృద్ధికి సంబంధించిన పనులపై అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17( నిజం చెబుతాం ) రామంతాపూర్ డివిజన్ రాంశంకర్ నగర్, లో గురువారం కార్పొరేటర్ బండారు శ్రీ వాణీ వెంకట్ రావు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ కాలనీలో రూ.78 లక్షలతో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, వర్క్ ఇనస్పెక్టర్ మహేందర్ స్థానికులు పాల్గొన్నారు.

## నాచారంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో విస్తృత పర్యటన

### - కార్పొరేటర్ శాంతి సాహిత్యం శేఖర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,( నిజం చెబుతాం)నాచారంలో కార్పొరేటర్ శాంతి శేఖర్ అధికారులతో కలిసి విస్తృత పర్యటన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులు పూర్తి అయినను ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ తో కలిసి పటేల్ కుంట చెరువును పర్యవేక్షించడం జరిగింది. తక్షణమే సివరాజ్ డైవర్షన్ పైప్ లైన్ ను వాడుకలోకి తేవాలని ఆదేశించడం జరిగింది.అలాగే చెరువు చుట్టూ బండు నిర్మించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. అనంతరం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించేందుకు ఎఫ్ టి సి యంత్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎరుకల బస్తీలో చెరువుకు ఆనుకొని నిర్మించుకున్న ఇండ్లలోని వారు హైడ్రా వల్ల మా ఇల్లులు ఏమైనా పోతాయేమోనని భయపడుతుండటంతో వారికి భరోసా ఇచ్చి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అంటూ ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గ్రేటర్ బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ ఇరిగేషన్ అధికారులు డి ఈ నరేందర్ ఏ ఈ ఈ సుధీర్ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

## పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి

### - ధరణి పెండింగ్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి
### - కోర్టు ఏర్పాటు పనులు పరిశీలన
### - మెదక్ ఆర్డిఓ రమాదేవి




అల్లాదుర్గం అక్టోబర్ 17 (నిజం చెపుతాం )అల్లాదుర్గం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి సూచించారు. అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయంను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం నవంబర్ ఆరో తేదీ వరకు నేరుగా తాసిల్దార్ కార్యాలయంలో ఓటరులు దరఖాస్తులు చేసుకోవచ్చని గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మీడియా కవరేజ్తో విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్ణీత వ్యవధిలో భూసేకరణ మధ్యవర్తిత్వ కేసులు జాబితా లు తయారు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మీ సేవలో డాష్ బోర్డులోని అన్ని రకాల సర్టిఫికెట్ల దరఖాస్తులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఉప తాసిల్దార్ ఎండి ఇమ్రాన్, ఆర్ ఐ లు సందీప్, వరలక్ష్మి, సిబ్బంది కృష్ణ, రాజు, లింగమని తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు ఏర్పాటు పరిశీలించిన ఆర్డీవో ...

అల్లాదుర్గంలో నూతనంగా ఏర్పాటు కానున్న జూనియర్ సివిల్ కోర్టు భవనాన్ని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి గురువారం పరిశీలించారు. ఈ నెల 19 కోర్టు ప్రారంభం కానుందని సకాలంలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఆర్ ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం, అక్టోబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్మాన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, సరూర్నగర్ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ బేర బాలకిషన్ నాయకులు భాగ్ మారు సత్యనారాయణ గౌడ్, మునగాల బుచ్చి నారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన సూచించారు. ఒక నియంత పాలనకు చమర గీతం పాడి ప్రజాపాలనను తెచ్చుకున్న ప్రజలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం దొరుకుతుందని ఆయన అన్నారు.

## శ్రీ సమర్ధ సద్గురు సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలో పాల్గొన ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ సమర్ధ సద్గురు సాయిబాబా మందిరం లో ప్రత్యేక పూజ లో ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పోరేటర్(జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్) దేప సురేఖ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సమర్ధ సద్గురు సాయిబాబా మందిరానికి తమ స్వంత స్థలాన్ని విరాళంగా అందించిన బండపల్లి రీతా(అమల) సంతోష్ , బండపల్లి కుటుంబ సభ్యులను అభినందించి, శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ స్వంత స్థలాన్ని మందిరానికి ఇవ్వడాన్ని అభినందించారు. గతంలో భూకబ్జాదారుల నుండి ఈ స్థలాన్ని కాపాడటంలో మాజీ కార్పోరేటర్ సురేఖ స్థల యజమానులు, గ్రీన్ హిల్స్ కాలనీ అసోసియేషన్ వారు కృషి చేశారని కొనియాడారు. ఈ ప్రదేశంలో ఇంత మంచి మందిర నిర్మాణానికి దోహద పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర(హైటెక్ రామ్), పిట్ట హరినాథ్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ గౌడ్, కుంచారపు సురేంద్ర కుమార్ (సురేష్), తలాటి రమేష్, దినేష్ సింగ్, భూపాల్ రెడ్డి, నగేష్, లింగ స్వామి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ శివ, జంగా రెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని డిజిపి దృష్టికి తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



నిజం చెపుతాం అకారణంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గురువారం రాష్ట్ర డిజిపి జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ నాయకుల బృందంతో కలిసి డిజిపి కి వినతి పత్రం అందజేసి బీఆర్ఎస్ కార్యకర్తల పట్ల పోలీసులు వివరిస్తున్న తీరును వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీలు తమ వాయిస్ ను వినిపించవలసి ఉంటుందని, ప్రతి చిన్న విషయంపై కార్యకర్తలను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు యాదగిరిలతో కలిసి డీజీపీకి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు



అల్లాదుర్గం అక్టోబర్ 17 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం. అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శంకర్ లు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని క్వింటాలుకు 2320 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఐ ,సందీప్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, ఏపీఎం నాగరాజు, సీసీలు ఆబేద్, బేతయ్య, సతీష్ తదితరులు ఉన్నారు

## వెలుగుట్ట మల్లికార్జున ఆలయంలో హుండీ చోరీకి ప్రయత్నించిన దుండగుడు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ( నిజం చెబుతాం)ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి వెలుగు గుట్టలో శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో హుండీ చోరీ కి యత్నించిన దుండగుడు ఆలయ వాచ్మెన్ అప్రమత్తతతో పరుగులు తీసిన నిందితుడు.సీసీ కెమెరా లో రికార్డ్ అయినా దృశ్యాలు..ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆలయ కమిటీ...చైర్మన్ రఘు రొండ్ల శ్రీకాంత్ రెడ్డి మాదాడి రమేష్ రెడ్డి, ప్యాట మురళి, విజయ్ కుమార్ తెలిపారు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు. మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో హుండీ ని ఆలయ కమిటీ, ఈవో రమాదేవి ఆధ్వర్యంలో లెక్కించారు, 59 వేల రూపాయలు హుండీ ద్వారా వచ్చాయని ఆలయ కమిటీ తెలిపారు,

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### - మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డి.



మహేశ్వరం, అక్టోబర్ 17 నిజం ,చెబుతాం న్యూస్ ప్రతినిధి:హాస్టల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో శైలజా రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత తో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్లో చదివించేందుకు పేద విద్యార్థుల తల్లిదండ్రులు వారు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలను కలలుగని హాస్టల్లో చదివించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆ తల్లిదండ్రుల ఆశలను అమ్ము చేయకుండా హాస్టల్లో మంచి విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించి హాస్టల్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె సూచించారు. హాస్టల్ తో పాటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన గౌడ సంఘం కాంగ్రెస్ యువ నాయకులు



మాడ్గుల అక్టోబర్ 17 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్,పాత బ్రాహ్మణ పల్లి అందుగుల వీటితో పాటు తదితర గ్రామాల గౌడ సంఘం కాంగ్రెస్ యువ నాయకులు గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.ఎన్నో యేండ్ల నుండి గీత కార్మికులకు లైసెన్సు లేక ప్రమాద భీమకు నోచుకోవడం లేదని నియోజవర్గంలోని గీత కార్మికులందరికీ లైసెన్స్ లు అందే విధంగా,ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్లు గీత వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందే వారందరికీ అందజేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరగా ప్రభుత్వ నుండి గీత కార్మికులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఎరుకలి శివ కుమార్ గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెల్ల రమేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అందుగుల గ్రామానికి చెందిన కొప్పుల జగన్ గౌడ్, పాలకూర్ల కరుణాకర్ గౌడ్, గజ్జ సత్య గౌడ్, చుక్క వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా సంబంధిత అధికారులతో కలిసి పర్యటించిన అంబర్పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్



అంబర్పేట్: అక్టోబర్ 17( నిజం చెపుతాం) ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో మరియు సంబంధిత అధికారులు, సిపిఎల్ అడిషనల్ డీసీపీ వెంకట్రావు తో కలిసి సిపిల్ లోని పటేల్ నగర్ చౌరస్తా వద్దగల వరద కాలువను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే పటేల్ నగర్ దేవస్థానం వెనుక భాగంలో ఉన్నటువంటి వరద కాలువ రిటైనింగ్ వాల్ నిర్మించాలని, వరద కాలువలో ప్రతిరోజు కూడా పూడికతీత పనులు ఎప్పటికప్పుడు వేగవంతంగా నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఎంసి మారుతి దివాకర్, జిహెచ్ఎంసి %ణజుజు% ప్రశాంతి,అడిషనల్ కమాండెంట్ సిపిఎల్ డీసీపీ వెంకట్రావు , ఏసీపి మురళీధర్, సిపిఎల్ కమాండెంట్ వీరు, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గా,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడకండి బ్రహ్మచారి,మహేష్ ముదిరాజ్,మోసిన్,హైమద్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను టార్గెట్ చేసే వారిని కఠినంగా శిక్షించాలి

### - బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి



చేవెళ్ల, అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్) :దేవాలయాలపై దాడులకు పాల్పడే వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముత్యాలమ్మ గుడిలో విధ్వంసం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ ఒక వర్గం వారు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఘర్షణలు రేకెత్తి అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులెవరు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా హిందువులంతా ఏకం కావాలని కోరారు. హిందూ సమాజాన్ని, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపైనే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. హింసను ప్రేరేపించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్, చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు శర్వలింగం, బీజేవైఎం జిల్లా సెక్రటరీ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



తల్లాడ అక్టోబర్ 17 (నిజం చెప్తాం) తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో బహుజన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ బిల్లుపాడు గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసినారు అదేవిధంగా యొక్క స్వచ్ఛంద సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామినేని రామప్పరావు పగడాల లచ్చిరెడ్డి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తేల్లూరి చిన్న యేసు బోనాసి శ్రీనివాసరావు నల్ల గట్ల లాజరు యలమర్తి పౌరులు బాబురావు లాజరు తదితరులు పాల్గొని యొక్క ప్రోగ్రాంలో విజయవంతం చేయడం జరిగినది అదేవిధంగా రాబోయే రోజుల్లో బహుజన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ తల్లాడ నంద వృద్ధులకు వికలాంగులకు నిత్య అన్నదాన కార్యక్రమం ఆస్పత్రిలో మెడికల్ బిల్లు పై దృష్టి ఉంచుతానని సభాముఖంగా తెలియజేసినారు యొక్క సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్నటువంటి బహుజన సేవా సమితి అధ్యక్షులకు రాష్ట్ర ప్రజలు జిల్లా ప్రజలు మండల గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ అక్టోబర్ 17(నిజం చెబుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ ని ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు

### - మణుగూరులో చుక్కల నుంటుతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలి
### - నకిలీ నిత్యవసర వస్తువుల పై నిఘా పెట్టాలి
### - మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు మణుగూరులో చుక్కల నుంటుతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలి నకిలీపై నిఘా పెట్టాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డికి గురువారం నాడు వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరులో కూరగాయల అధిక ధరలు మధ్యతరగతి నిరుపేదలకు అందుబాటులో లేవని ఆంధ్రాలో ఏ ప్రాంతం ముంపునకు గురైనా ఆ సాకుతో మణుగూరులో కూరగాయలు రేట్లు అమాంతం పెంచేస్తున్నారని.కూరగాయల వ్యాపారులు సిండికేట్ గా మారి వారానికి రెండు సార్లు పాటల కొట్టని మరొకటని అధిక రేట్లకు అమ్మి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. దళారులు సంఘటితంగా రైతులను మార్కెట్లో నేరుగా అమ్మనీయని పరిస్థితని మణుగూరు అధిక రేట్ల కూరగాయలపై పూర్తిస్థాయి అధ్యనయం చేసి వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా నకిలీ టీ పొడి నకిలీ పాలు మరియు నిత్యవసర వస్తువులలో అనేకం నకిలీ అయ్యాయని కొంతమంది వ్యాపారుల స్వార్థానికి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల భారీ వర్షాలు మణుగూరును ముంచెత్తిన సమయంలో ఎమ్మెల్యే ని కలెక్టర్ ని ఇతర అధికారులను సిబ్బందిని స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఆయన అందించిన అండదండలు మా మణుగూరుకు మంచి చేసే తహశీల్దార్ సార్ వచ్చారని సంతోష పడుతున్నారని ప్రశంసించారు. సామాజిక కార్యక్రమాలతోపాటు ప్రభుత్వ భూముల సంరక్షణ తోపాటు అనేక అంశాలలో మణుగూరు పై వి. రాఘవ రెడ్డి మార్కు ప్రత్యక్షంగా కనబడుతున్నదన్నారు. దయచేసి తమ విన్నపాన్ని మన్నించి కూరగాయల అధిక రేట్లను నకిలీ టీ పొడి మరియు ఇతర నిత్యవసర వస్తువుల తోపాటు ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజులు ప్రైవేట్ వైద్యం పై కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ఆకస్మిక తనిఖీలు నిర్వహించటం లేదా కూరగాయల వ్యాపారులను, ఇతర వ్యాపారులను పిలిపించి మాట్లాడి ప్రజలకు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించినట్లు కర్నే బాబురావు తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధం అమలేది..?

### - గ్రామాల్లో యథేచ్ఛగా వాడకం
### - అవగాహన కల్పించని అధికారులు




టేకులపల్లి అక్టోబర్ 17 (నిజం చెపుతాం)పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రాణ హానిగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరుగుతుండటమే ఇందుకు నిదర్శనం. భూమిలో కరిగిపోయే, కరగలేని ప్లాస్టిక్ వాడకంతో వాయు కాలుష్యం, ఇతర సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో అధికారులు సైతం విఫలమవుతున్నారు.

### - పర్యావరణానికి ముప్పు

గ్రామాలలో ప్లాస్టిక్ నిషేధం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్లాస్టిక్ కవర్లు, వాటార్ బాటిళ్ళవాడకం రోజురోజుకు పెరిగిపోతుంది. చెరువులు, కుంటల్లో ప్లాస్టిక్ సంచులు పడేయడంతో నీరు కలుషితమవుతుంది. దీంతో మూగజీవాలకు హాని కలిగి మృత్యువాత పడుతున్నాయి. భూమిపై ఉన్న ప్రాణులే కాక నీటి వనరుల్లో ఉండే జలచరాలు సైతం ప్లాస్టిక్ ను తిని ప్రాణప్రాయానికి గురవుతున్నాయి.

### - అవగాహన కరువు

ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందనే విషయంపై ప్రజలకు తెలియడం లేదు. ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధంపై కేవలం ప్రకటనలకే పరిమితం అవుతుంది. వీటి అవసరం తీరగానే ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వస్తువులు వేయడంతో భూమి కలుషితం అవుతుంది. ప్లాస్టిక్ తో వాయు కాలుష్యం ఏర్పడి పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.

## మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి.సిఐటియు



టేకులపల్లి అక్టోబర్ 17 (నిజం చెపుతాం న్యూస్)-మినీ టీచర్ నుండి మెయిన్ అంగన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్ వా డీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టేకులపల్లి లో గురువారము ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, కొండపల్లి శకుంతల మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం, ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందులపాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంప్రమోషన్ పొందిన వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు .ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని టేకులపల్లి సిడిపిఓ మంగతారకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి



భద్రాచలం అక్టోబర్ 17 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మినీ టీచర్ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు లలిత,సావిత్రి మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందులపాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంప్రమోషన్ పొందిన వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు.ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ నవ్యశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



బోనకల్ : అక్టోబర్ 17. నిజం చెపుతా%శీ%:విద్యుత్ షాక్ తో సూడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలో నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నారాయణపురం గ్రామానికి చెందిన నంబూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన సూడి గేదె పొలంలోకి మేతకు వెళ్లిన సమయంలో వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్లు అలాగే కరెంటు పాస్ అయ్యే కొన్ని వైర్లు కిందికి ఉండటమే కారణమని అంటున్నారు, గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందనీ వారు అన్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన గేదె చనిపోయిందని. తననీ ప్రభుత్వం ఆదుకోవాలని రైతు నంబూరి వెంకటేశ్వర్లు వేడుకుంటున్నారు.

## కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్డు నందు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఈరోజు బయ్యారం క్రాస్ రోడ్ నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు కోరం భీమ్ ఆశయాలను సమాజం కొరకు పోరాటం చేసి ప్రాణాలు అర్పించినటువంటి పోరాట వీరుడు ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ యొక్క ఆశయాలు జల్ జమీల్ జంగల్ అనే నినాదం ఏదైతే ఉందో దాన్ని నినాదంగా తీసుకొని భవిష్యత్తులో ఆదివాసులు అంతా కూడా ఐక్యమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని తెలియజేసి ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుల పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దయాకర్ రెడ్డి



బోనకల్ : అక్టోబర్ 17. నిజం చెపుతాం:మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం. చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్ ను ఉన్నంతంగా తీర్చి దిద్దుకోవాలి




పినపాక అక్టోబర్ 17(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు బయ్యారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మాల్సూర్ స్థానిక డిగ్రీ కళాశాల లో డ్రగ్స్ గంజాయి వినియోగం వల్ల జరిగే దుసపరిణామలపై విద్యార్థుల కు అవగాహనా కల్పించారు యువత మత్తుకు లోనై వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అక్రమ మార్గంలో గంజాయి సరఫరా చేస్తు జైలు పాలు అవుతున్నారని అన్నారు యువకులు విద్యార్థులు మంచిగా చదువుకొని తమ భవిష్యత్ ని ఉన్నంతంగా తీర్చిదిద్దుకోవాలని అంతేగాని డ్రగ్స్ కి మత్తు పదార్థాలు కి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పలుచచనలు చేసినారు ఈ కార్యక్రమం లో టీజీ పిఅస్పీ పోలీస్ సిబ్బంది కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినపినపాకఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక అక్టోబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు నందు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఈరోజు బయ్యారం క్రాస్ రోడ్ నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు కోరం భీమ్ ఆశయాలను సమాజం కొరకు పోరాటం చేసి ప్రాణాలు అర్పించినటువంటి పోరాట వీరుడు ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ యొక్క ఆశయాలు జల్ జమీల్ జంగల్ అనే నినాదం ఏదైతే ఉందో దాన్ని నినాదంగా తీసుకొని భవిష్యత్తులో ఆదివాసులు అంతా కూడా ఐక్యమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని తెలియజేసి ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుల పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు,తదితరులు పాల్గొన్నారు